తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
8 సెప్టెంబర్ 2026
పేజీలు - 12

# వినాయక విగ్రహాలు రెడీ..



- అమ్మకానికి పెట్టిన వ్యాపారస్తులు
- ఒక్కో విగ్రహానికి రూ.3 వేల నుండి 15 వేల వరకు
- ముందే బుక్ చేసుకుంటున్న భక్తులు
- వరంగల్ నగర ప్రధాన దారుల్లో దర్శనమిస్తున్న గణపతి విగ్రహాలు

వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 07( జనం సాక్షి) : గల్లీ గల్లీలో.. వాడవాడలో.. ఊరు ఊరునా.. నగరమంతా వినాయక మండపాలు ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలను పెట్టి తొమ్మిది రోజులు వైభవంగా భక్తిశ్రద్ధలతో పూజించే వినాయక చవితి ఈనెల 14న ఉంది. పిల్ల పెద్ద అనే తేడా లేకుండా ఆదిదేవుడైనటువంటి వినాయకుని పూజించేందుకు అన్ని వర్గాల ప్రజలు, భక్తులు ముందస్తుగానే తమ తమ ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రధానంగా వినాయకులను కొనుగోలు చేయాలి. అందుకు ముందుగా తమకు కావలసినటువంటి సైజులో అందమైనటువంటి వినాయకులను ఎంపిక చేసుకోవడానికి ముందుగానే ఆయా వినాయక వ్యాపారస్తుల నుండి బుక్ చేసుకోవడం జరుగుతుంది. ప్రధానంగా వరంగల్ నగరంలోని ఎంజీఎం సెంటర్, మున్సిపల్ కార్పొరేషన్ సెంటర్, కాశిబుగ్గ, ఫోర్ట్ వరంగల్ రోడ్డు, హనుమకొండ, కాజీపేట మొదలైన నగర ప్రాంతాలే కాకుండా గ్రామీణ ప్రాంతాలైనటువంటి అన్ని నియోజకవర్గ కేంద్రాలు మండల కేంద్రాలలో కూడా తయారు చేసిన వినాయకులను కొనుగోలు చేసేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే చాలామంది బుక్ చేసుకున్నట్లు తెలుస్తోంది. సైజును బట్టి రూ .3000 నుండి 15 వేల వరకు వినాయక విగ్రహాల ధరలు ఉన్నట్లు వ్యాపారస్తులు చెప్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో వందలాది విగ్రహాలు తయారుచేసిన వ్యాపారస్తులు ఇప్పటికే చాలా విగ్రహాలు అమ్ముడు పోవాల్సి ఉండగా అలాగే ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. ఏడాది మొత్తం తాము ఇదే వృత్తిపై ఉంటున్నామని, ప్రస్తుతం తయారు చేసినటువంటి వినాయక విగ్రహాలు పూర్తిగా అమ్ముడు పోతేనే తమకు లాభమని అంటున్నారు. అయితే ప్రభుత్వం పర్యావరణ పరి రక్షణలో భాగంగా మట్టి వినాయకులను ప్రతిష్టించాలి అంటూ విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది. ఇటీవల కాలంలో చాలామంది మట్టి వినాయకులను తయారు చేసేందుకు ఆసక్తి చూపిస్తుండడమే కాకుండా గత సంవత్సరం కూడా మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించిన పరిస్థితి ఉంది. వారం రోజుల ముందే తాము బుక్ చేసుకున్నటువంటి వినాయకులను తీసుకెళ్లేందుకు ఆయా వినాయక మండపాల నిర్వాహకులు వాహనాల్లో తీసుకెళ్తుండడం కనిపించింది. ఇంకా రెండు మూడు రోజుల తర్వాత వినాయక విగ్రహాలను ప్రతిష్టించేందుకు ఆయా వినాయక విగ్రహాలు ఉన్నటువంటి కేంద్రాల నుండి తమ వినాయక మండపాల వరకు తీసుకెళ్లేందుకు మరింత సందడి నెలకొనే పరిస్థితి ఉంది. ఏది ఏమైనా ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజించే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది.



## వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలులో
# జిల్లాను ముందంజలో నిలబెట్టాలి

- జిల్లాలో విస్తృతంగా ఎన్సిడీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 7 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉండే గర్భిణులకు నెలవారీ ఆరోగ్య పరీక్షలను నిర్వహించడంపై వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల అమలుతీరు, గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ కేసులు, తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవల్లో జిల్లా ముందంజలో నిలవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది మాతా శిశు సంరక్షణ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని తెలిపారుఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో క్షేత్రస్థాయిలో విస్తృత స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్య శిబిరాలను ఎక్కువగా నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీఐవో డాక్టర్ కృష్ణారావు, అడిషనల్ డీఎంహెచ్ వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎన్సీడీ అధికారి డాక్టర్ మురళి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ రజిత, డిప్యూటీ డీఎంహెచ్ వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఐడీఎస్పీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ), హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని కోరుతూ గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి కాలుష్యం ద్వారా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ప్రజలు పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించడం మిగతా 19లో..

# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం

- మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్...



నస్పూర్(జనంసాక్షి): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 09వ డివిజన్ సీతారాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక కృషి ఫలితంగా మంచిర్యాల నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రంలోనే నాల్గవ సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని మేయర్ దర్శి మధుకర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం,విద్యాభ్యాసం పై సానుకూల ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థుల సంక్షేమం,విద్యాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తన స్వగ్రామమైన సీతారాంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని మేయర్ దర్శి మధుకర్ తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,హరే కృష్ణ ఫౌండేషన్‌కు, మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దర్శి మల్లేష్ ,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొక్కిరాల మోహన్ రావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,సంబంధిత అధికారులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలకురాలు డా. యోగితా రాణా



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07(జనంసాక్షి ): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలని ప్రత్యేక హోటరు సవరణ పరిశీలకురాలు, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితా రాణా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో హియరింగ్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మిగతా 19లో..

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- కబడ్డీ,వాలీబాల్,ఖో ఖో క్రీడల సెలక్షన్స్ ప్రారంభం.
- వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్.
- విద్యార్థులతో సరదాగా కబడ్డీ ఆడిన సర్పంచ్.





**గూడూరు,సెప్టెంబర్07(జనంసాక్షి):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని గూడూరు మెజార్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 70వ,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జి ఎఫ్) గూడూరు మండల స్థాయి క్రీడ ఎంపికలకు ముఖ్య అతిధిగా సునీత కొమ్మాలు నాయక్ హాజరై కబడ్డీ,వాలీబాల్,ఖో ఖో క్రీడలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో సరదాగా కబడ్డీ ఆడారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ,క్రీడా స్ఫూర్తిని చాటుతూ మండల స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎదగాలని కొనియాడారు. అదేవిదంగా క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,సమయపాలన, పట్టుదల,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో కూడా ఎంతో ప్రతిభ దాగి ఉందని,సరైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభను చాటగలరని అన్నారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా ,క్రీడలను కూడా తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించి, వారి ప్రతిభను వెలికితీయడానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి ఆడెపు సుజాత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,నాయకులు బీరం శ్రీపాల్ రెడ్డి,వార్డు సభ్యులు,వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి



**నెరడిగొండ సెప్టెంబర్7(జనంసాక్షి):** ఎస్ఐఆర్ సవరణ (హెరింగ్) ప్రక్రియలో భాగంగా జిల్లాలో పారదర్శకమైన, తప్పులులేని ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ఎంపీడీఓ గంగాసాగర్ రెడ్డి కోరారు.సోమవారం రోజున మండలంలోని వాగ్దరి గ్రామంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్)పై ఎంపీడీఓ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణలో తప్పులు వ్యత్యాసాలు ఉన్న క్షేత్రస్థాయిలో చేపడుతు విచారణకు ఓటరే స్వయంగా రాలేని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు,బంధువులు సైతం హాజరై,విచారణకు వచ్చేవారు కుల జనన ధ్రువీకరణ పాస్‌పోర్టు శాశ్వత నివాస పత్రం, ఎస్ఎస్సి మెమో ఏదైనా గుర్తింపు పత్రం ఒకదాని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు.అనంతరం సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ (ఎస్ఐఆర్)సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు ఎంపీడీఓ అధికారులు గ్రామ సర్పంచ్ జాధవ్ విజయ్ కుమార్,ఉప సర్పంచ్ సోయం లక్ష్మీన్,బిఎల్ఓ సూపర్వైజర్ శంకర్ గ్రామ పరిపాలన అధికారి రాజారాం జీపీ సెక్రెటరీ నవీన్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ చౌరస్తాలో బిఆర్ఎస్ నేతల ఆందోళన

- ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు రోడ్డుపై బఠాయించి నిరసన
- పెద్ద ఎత్తున నినాదాలతో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ హనుమకొండ చౌరస్తాలో మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తరఫున తమ వాణిని వినిపించాల్సిన ప్రజాప్రతినిధులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీలో ప్రజా సమస్యలు లేవనెత్తకుండా అడ్డుకునే చర్యలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు రాస్తారోకో సందర్భంగా హనుమకొండ చౌరస్తాలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం పోలీసులు ఆందోళనలో పాల్గొన్న దాస్యం వినయ్ భాస్కర్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి ,మాజీ కార్పొరేటర్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# 1000 రోజులు గడిచిన ఆరు గ్యారంటీలు

## 420 హామీలు అమలు ఎక్కడ



**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 7(జనంసాక్షి )** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420,హామీలు, ఇచ్చి దాదాపుగా 1000,రోజులు గడుస్తున్న ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అములు చేయకపోవడం విడ్డురామని, బిఆర్ ఏస్ నాయకుల ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే కోనేరు. కోనప్ప ఆదేశాల మేరకు, సోమవారం రోజున పెంచికల్ పేట్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొండపల్లి మాజీ సర్పంచ్, ఉపాసి. సంజీవ్ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఇచ్చిన హామీలు నరవేర్చేవరకు బిఆర్ ఏస్. పార్టీ పోరాటం చేస్తుందని రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వనికి సరైన బుద్ధి చెబుతారని అయన అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, చౌదరి. తిరుపతి, మాజీ సర్పంచ్‌లు, జాజిమొగ్గ. శ్రీనివాస్, పాలే. సుధాకర్, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్



**గూడూరు,సెప్టెంబర్07(జనంసాక్షి):** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్ అన్నారు. సోమవారం గూడూరు మండలం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా ప్రజలకు రేషన్ సరుకుల పంపిణీతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఈ స్మార్ట్ రేషన్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.అదేవిదంగా గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామలైన చక్రు తండా, లక్ష్మితండా, హట్యా తండా, పిల్లిగుంట్ల తండా, గ్రామ ప్రజలందరూ దామరావంచ గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీపీఓ వెంకన్న,కారోబార్ సత్యనారాయణ,ఈసం నరేష్ కుమార్,దారం పద్మ,షేక్ మహిముద, కందికట్ల లచ్చుమ్మ,ఈసం భద్రమ్మ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపేటలో పోషకాహార వారోత్సవాలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7 ( జనం సాక్షి):** మండలంలోని పాపయ్య పేట గ్రామంలో పోషకాహార వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లింగాల సారంగం, పంచాయతీ కార్యదర్శి కత్తెరపెల్లి రాజు, వార్డు సభ్యులు గుర్రం రవి, టేకుల స్వామి, అంగన్వాడి టీచర్లు పుష్పలత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల మండలంలో పేదలకు ఉచిత విద్యుత్ మీటర్లు ఇవ్వాలి

### : 'ప్రజావాణి'లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

### ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా మీటర్లు మంజూరు చేయాలని జితేందర్ విజ్ఞప్తి



**(పలిమెల సెప్టెంబర్ 7 జనం సాక్షి )**పలిమెల మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ విద్యుత్ మీటర్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద ప్రజలకు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ఉచితంగా విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని కోరుతూ మండల వాసి జితేందర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం సమర్పించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో పాల్గొని మండల ప్రజల సమస్యను జిల్లా అధిపతి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ... పలిమెల మండలంలోని అనేక గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు విద్యుత్ కనెక్షన్, మీటర్ లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కొత్త విద్యుత్ మీటర్ తీసుకోవాలంటే రూ. 2,100 నుండి రూ. 2,300 వరకు ఖర్చు అవుతోందని, ఇది అత్యంత వెనుకబడిన మారుమూల/గ్రామీణ ప్రాంతమైన పలిమెలలోని రోజువారీ కూలీలకు, రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలకు తీవ్ర ఆర్థిక భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక భారం వల్ల చాలామంది మీటర్లు తీసుకోలేకపోతున్నారని, ప్రభుత్వం స్పందించి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలతో పాటు ఇతర నిరుపేద ప్రజలకు పూర్తిగా ఉచితంగా విద్యుత్ మీటర్లు అందజేసి వెలుగులు నింపాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఈ విషయంపై సానుకూలంగా స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జితేందర్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 07(జనంసాక్షి).**వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను నమోదు చేసి అనుమతి పొందాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేని వారు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమతులు పొందిన తర్వాతే మండపాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.మండపాల వద్ద జూదం, అభ్యంతరకర ప్రసంగాలు, అవాంఛనీయ కార్యకలాపాలకు తావివ్వకుండా భక్తి కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని తెలిపారు. మసీదులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాల సమీపంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రార్థనా సమయాల్లో మసీదుల సమీపంలోని మండపాల నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని కలెక్టర్ సూచించారు. డీజేలకు అనుమతి లేదని, మండపాల వద్ద భక్తిగీతాలను మాత్రమే వినిపించాలని స్పష్టం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మండపాల వద్ద విద్యుత్ తీగలు, స్విచ్ బోర్డులు, దీపాలను సురక్షితంగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనెక్షన్ల కోసం ముందుగానే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రమాదాలకు తావులేకుండా నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించాలని తెలిపారు. పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీరు తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.మండల స్థాయిలో తహసీల్దార్లు పంచాయతీ కార్యదర్శులు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి అవసరమైన ఏర్పాట్లపై కార్యాచరణ రూపొందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన శాఖలో పని దొంగలు

### థంబ్ పెట్టడం.. సొంత పనులు చూసుకోవడం

### ఎవరి ఇష్ట రాజ్యం వాళ్లది



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 07 ( జనం సాక్షి)** వరంగల్ నగర పాలక సంస్థలో పనిచేస్తున్న ఉద్యానవన శాఖలోని కొందరు ఔట్సోర్సింగ్ సిబ్బంది తమ ఇష్ట రాజ్యంగ వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా ఈ శాఖలో 165 మంది పనిచేస్తున్నారు. ఇందులో నలుగురు హెచ్ ఏ లు ఉన్నారు. ప్రస్తుతం పెరిగిన జీతంతో కలుపుకుంటే ఒక్కొక్కరికి 15,650 పైన వస్తుంది. వీరు నగరంలోని ఉద్యానవనాల అభివృద్ధి కోసం, సుందరీకరణ కోసం, మొక్కలు పెట్టడం, వాటికి నీళ్లు పెట్టడం, మొక్కల మధ్య గడ్డి చెత్తాచెదారం తొలగించడం, డివైడర్ల మధ్య, పార్కులలో పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉండేలా పనులు చేయాల్సి ఉంటుంది. ఉదయం 6 గంటలకు తంబు పెట్టిన తర్వాత కొద్దిసేపు అక్కడే అటు ఇటు తిరిగినట్టు చేసి ఎవరికి చెప్పకుండా కొందరు తమ సొంత పనులకు వెళ్తున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా మళ్లీ 2



గంటలకు తంబు పెట్టడానికి ముందు వచ్చి తంబు పెట్టి వెళ్తున్నట్లు సమాచారం. ఈ విషయంలో చాలామంది నిజాయితీగా తమ పని తాను చేసుకుంటూ పోతుండగా కొందరు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు చర్చ జరుగుతుంది. సంబంధిత అధికారులు అప్పుడప్పుడు పర్యవేక్షణ చేస్తున్న సమయంలో ఇలాంటివి గుర్తుపట్టి తగిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా ఆ కొందరిలో మార్పు రావడంలేదని అనుకుంటున్నారు. ఇదే విషయమై సిహెచ్ఓ లక్ష్మారెడ్డి ని వివరణ అడుగగా తాము నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని, ఎవరైనా డ్యూటీ చేయకుండా ఉంటే వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా అలాంటివారి జీతాన్ని కూడా కట్ చేస్తున్నట్లు చెప్పారు. ఏది ఏమైనా ఉద్యానవన శాఖలో జీతం తీసుకుంటూ పని చేయకుండా ఊరకనే ఉండే వాళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

## మాల సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుంది రోస్టర్ పాయింట్ సవరించాలి



**సారంగాపూర్,సెప్టెంబర్7(జనం సాక్షి):** సారంగాపూర్ మండల మాల సంఘాల నాయకులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో ఎస్సీ వర్గీకరణ ద్వార మాల సామాజిక వర్గానికి కేటాయించిన 22 వ రోస్టర్ పాయింట్ వల్ల రాష్ట్రం లోని మాలలు తీవ్రంగా నష్టపోతున్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు వెలువడిన ఉద్యోగ ప్రకటనలలో మాల సామాజిక వర్గాలకు ఒక్క సీటు కూడా రాని పరిస్థితి నెలకొంది . దీని ద్వార విద్యా ఉధ్యోగాలలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ కావున మాలలకు 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని . రోస్టర్ పాయింట్లను సవరించే వరకు ఎటువంటి ఉద్యోగ ప్రకటనలు చేయవద్దని ప్రభుత్వానికి మాల సంఘాలు వినతి పత్రం ద్వారా తెలిపారు . ఈ కార్యక్రమం లో మాల సంఘాల నాయకులు కొంతం మురళీధర్ , ఈశ్వర్ , దేవిశంకర్, దేవి ముత్యం, కొండరమేష్ , పిల్లి శేఖర్ , సాయిచరణ్ , మనోహర్ , జి గంగాధర్ , యస్ , గంగాధర్ , లస్మన్న, గంగయ్య తదితరులు పాల్గొన్నారు .

## ఫీజు బకాయిలపై 'చలో అసెంబ్లీ'

### బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



**కాసిపేట సెప్టెంబర్ 07 (జనం సాక్షి )**విద్యార్థుల ఫీజు బకాయిల సమస్యపై ఈరోజు చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయనతో పాటు బీజేపీ నాయకుడు మీనుగు రమేష్ ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా దేవాపూర్‌లో బీజేపీ నాయకులు సంతోష్, బాలాజీలను కూడా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల సమస్య పరిష్కారం కోసం చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని వారు పేర్కొన్నారు.

## రూ.15 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలి

### ఫీజు బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం



**రెబ్బెన,సెప్టెంబర్ 07(జనం సాక్షి):**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రూ. 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపును కోరుతూ చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడటం సరికాదన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు కుందారపు బాలకృష్ణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్, బీజేవైఎం రెబ్బెన మండల ప్రధాన కార్యదర్శి బక్క ఆనంద్‌లను పోలీసులు అర్ధరాత్రి, తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేసి రెబ్బెన పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాయొద్దని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

- శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ చైర్మన్ గాంతి కృష్ణారెడ్డి
- శ్రీ భద్రకాళి అమ్మవారికి చీరే సారే సమర్పించిన సేవా ట్రస్ట్ సభ్యులు



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 07 ( జనం సాక్షి)** రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ చైర్మన్ గాంతి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి అమ్మవారికి మహబూబాబాద్ కు చెందిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరే సారే పూలు పండ్లు వివిధ రకాల ప్రసాదాలు సమర్పణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ రత్న హోటల్ నుండి శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయం వరకు మహబూబాబాద్, ఖమ్మం, భూపాలపల్లి, మంచిర్యాల వరంగల్ ప్రాంతాలకు చెందిన సుమారు 400 మంది మహిళలు కోలాటాలు నృత్యాలతో భక్తి పాటల భజనలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా శ్రీ భద్రకాళి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా చీర సారె సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. వైస్ ప్రెసిడెంట్ కాట్రగడ్డ నాగజ్యోతి మాట్లాడుతూ ఎంతో శక్తివంతమైనటువంటి భద్రకాళి అమ్మవారికి చీరే సారె సమర్పించడం వల్ల అందరికీ సుఖశాంతులు కలుగుతాయని నమ్మకం ఉన్నట్లు తెలిపారు. ట్రెజరర్ వసంత మాట్లాడుతూ శ్రీ భద్రకాళి అమ్మవారి దీవెనలు అందరి మీద ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రజనీర్ రెడ్డి, కే. సమత, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పలిమెల గోదావరి రహదారి నిర్మాణానికి రైతులు సహకరించాలి: సర్పంచ్ పుష్పలత



**(పలిమెల సెప్టెంబర్ 7 జనం సాక్షి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల పోలీస్ స్టేషన్ నుంచి గోదావరి నది వరకు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులకు గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు సోదరులు పూర్తిస్థాయిలో సహకరించాలని సర్పంచ్ జవ్వాజి పుష్పలత విజ్ఞప్తి చేశారు. ఏళ్ల తరబడిగా ఈ రహదారిపై ప్రయాణిస్తు రైతులు, ప్రజలు పడుతున్న నరకయాతనను గుర్తించిన రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రూ.3.20 కోట్లతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఇప్పటికే ఈ రహదారికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, మరో వారంలో ఇంజినీరింగ్ అధికారులు పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఆమె వెల్లడించారు. ప్రభుత్వం ఈ రహదారిని 30 ఫీట్ల వెడల్పుతో విస్తరించనున్న నేపథ్యంలో, రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతులు పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. ప్రస్తుతం రెండు, మూడు రోజుల్లో రైతులు మిర్చి మొక్కలు నాటే పనుల్లో నిమగ్నమై ఉన్నందున, ముందుజాగ్రత్తగా ఈ ప్రకటన విడుదల చేస్తున్నట్లు సర్పంచ్ స్పష్టం చేశారు. రైతులు రహదారి సరిహద్దుల్లో దున్నడం కానీ, కంచెలు వేయడం కానీ చేయవద్దని సూచించారు. ఒకవేళ రహదారి స్థలాన్ని ఆక్రమిస్తే యంత్రాల (మిషనరీ) సహాయంతో వాటిని తొలగించాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ప్రజల, గ్రామాభివృద్ధి దృష్ట్యా రైతులందరూ స్వచ్ఛందంగా సహకరించి పనులు వేగవంతమయ్యేలా చూడాలని కోరారు.

# రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- ఒకే పాఠశాల నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం సంతోషదాయకం
- ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7 ( జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావు, వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఆంగ్ల ఉపాధ్యాయులు కె. సంతోష్ కుమార్ లను పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన పిన్నింటి బాలాజీ రావు, కే. సంతోష్ కుమార్‌లను అభినందించారు. వారి సేవలు, అంకితభావం, విద్యార్థుల పట్ల బాధ్యత స్ఫూర్తిదాయకమని అన్నారు. ఒకే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందడం పాఠశాలకు, ఉపాధ్యాయ బృందానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వినూత్న బోధనా పద్ధతులు, సృజనాత్మక కార్యక్రమాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించడం పాఠశాలకే కాకుండా మొత్తం ఉపాధ్యాయ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన తమ సహచరులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతి కోసం సమిష్టిగా పనిచేస్తామని ఉపాధ్యాయ బృందం పేర్కొంది. అవార్డు గ్రహీతలు బాలాజీ రావు, సంతోష్ కుమార్‌లు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి అవార్డులతో గౌరవించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మొక్కలను నాటడమే కాదు బాధ్యతగా సంరక్షించాలి

### మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7( జనం సాక్షి):** మొక్కలను నాటడమే కాకుండా బాధ్యతగా సంరక్షించాలని మండల విద్యాశాఖ అధికారిని, చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ అన్నారు. చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల కిషోర్, పోలెపెల్లి రవి, అక్కెర ఉమాదేవి, కొక్కొండ రజిని, రావుల శ్రీనివాస్ రెడ్డి, దయనంపల్లి మంజుల, సునీల్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీల అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి




**నల్లబెల్లి, సెప్టెంబరు 7 (జనంసాక్షి):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి డిమాండ్ చేశారు. హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్, ఎంపీడీవోలకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా హామీల అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ఇప్పటికే అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్న హామీల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేసి, ప్రతి హామీ అమలుకు నిర్దిష్ట గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, క్లస్టర్ బాధ్యులు ఇగ్గీ శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో రమణారెడ్డికి పీఆర్టీయూటీఎస్ నేతల శుభాకాంక్షలు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** నూతనంగా నల్లబెల్లి మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పింగిలి రమణారెడ్డిని పీఆర్టీయూ–టీఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ–టీఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉడుత రాజేందర్, బానోతు కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డి. శ్రీధర్ బాబు, ఉపాధ్యక్షులు పురం బద్రీనాథ్, లదే రవీందర్, మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు నూతి రమేష్, బి. గోపీచంద్, రామ్ మనోహర్, సి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి పోకుండా అడ్డుకోవడం సరికాదు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 07 (జనం సాక్షి)** :బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ లోకి పోకుండా అడ్డుకోవడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ కి పోకుండా అడ్డుకోవడా న్ని నిరసిస్తూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళ న చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఇచ్చిన6 గ్యారం టీలు,13డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంబం ధిత ప్రజావాణి కేంద్రంలో ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాచర్ల గణేష్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభంసందర్భంగా అసెంబ్లీకి హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మె ల్యే లు, ఎమ్మె ల్సీలను అడ్డుకోవడమే కాకుం డా, ప్రజాప్రతినిధులనికూడా చూడకుండా వారిపై పోలీసులు దాడి చేసి, బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామి క చర్య అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి కూడా డైరెక్టర్ ఆకుల కుమార్, మాజి సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మాజి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, కౌన్సిలర్స్ చల్లా రమ్య-రఘు రెడ్డి, తాటికొండ మధు,బాలగాని అనిల్ గౌడ్,పొన్న రాజేష్, రాఘవాపూర్ సర్పంచ్ మెరుగు క్రాంతి కుమా ర్, యూత్ అధ్యక్షులు గుండె మల్లేష్,గుండె రంజిత్,శీలం శ్యామ్,ఎండి జబ్బార్, జ్యోతిరె డ్డి,నాగపూరి పావని, మారేడుపాక రమాదేవి, సుజాత,ప్రవీణ్,తాటికాయల అరుణకుమార్ హీరాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి)** అలవి కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సోమవారం వారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించి, 6 గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చారు కానీ ప్రజల సమస్యలను మాత్రం మరిచిపోయారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గుర్తున్నాయా? లేక అధికారం రాగానే ఆ హామీలన్నీ మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే సాకులు చెప్పడం, కాలయాపన చేయడం, సమస్యను పక్కదారి పట్టించడం ఇక చెల్లదని హెచ్చరించారు. 6 గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పూర్తి లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ హామీ అమలు చేశారు? ఏ హామీ పెండింగ్‌లో ఉంది? మిగిలిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారు? అనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, హామీల అమలులో ఇంకా నిర్లక్ష్యం చేస్తే బిఆర్ఎస్వి చూస్తూ ఊరుకోదని అన్నారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఎన్నికల హామీలు కాంగ్రెస్ పార్టీకి ప్రచార నినాదాలు కావచ్చు కానీ ప్రజలకు మాత్రం అవి జీవితంపై పెట్టుకున్న ఆశలు అన్నారు. ఆ ఆశలను వమ్ము చేస్తే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారన్నారు. హామీల అమలుపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేకపోతే నియోజకవర్గం నుంచి ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నునేటి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు గోగర్ల స్వప్న, కంపెల్లి రాజాం, పార్టీ ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్, యువజన విభాగం అధ్యక్షుడు సబ్బని అరుణ్, మాజీ కౌన్సిలర్లు రాజులాల్ యాదవ్, తాంగ్ర రామకృష్ణ, మాజీ కో ఆప్షన్ వాజిద్, నాయకులు బండారి ప్రవీణ్ కలీం, కలిల్ పాషా, దాగం చరణ్, బేడల మహేందర్, సోతుకు శ్రీనివాస్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### మహాసభలను జయప్రదం చేయాలని సూరం సాయి రాణి పిలుపు




**తాండూర్, సెప్టెంబర్ 07(జనం సాక్షి )**మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య తాండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్లను ఆ సంఘం నాయకులు ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తాండూర్ మండల అధ్యక్షురాలు సూరం సాయి రాణి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట పట్టణంలో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను యువత అంతా ఏకమై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు:ఉపాధి కల్పనలో ప్రభుత్వాల వైఫల్యం: పాలకులు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి ఆశలపై నీళ్లు చల్లారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రధాని నరేంద్ర మోదీ నిలబెట్టుకోలేకపోయారని ఆరోపించారు.యువత నిరాశ, నిస్పృహలు: దేశంలో 40 శాతం యువత ఉన్నప్పటికీ, వారి శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకోవడంలో మరియు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక పథకాలను రూపొందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనివల్ల నేడు యువత తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ తీరుపై విమర్శ: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఇంతవరకు ఆ ఖాళీలను భర్తీ చేయలేదన్నారు. 'రాజీవ్ యువజన వికాస్' పథకం పేరుతో దరఖాస్తులను స్వీకరించి, ఇంతవరకు ఎంపిక ప్రక్రియ చేపట్టలేదని, యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించలేదని పేర్కొన్నారు.భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ:యాదగిరిగుట్టలో జరిగే మూడు రోజుల మహాసభలలో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, నిరుద్యోగంపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్తు హక్కుల సాధన కోసం ఒక స్పష్టమైన పోరాట కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని సాయి రాణి తెలిపారు. కావున, తాండూర్ మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు, యువతీ యువకులు తరలివచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాండూర్ మండల సహాయ కార్యదర్శి కూర్సింగ తిరుపతి, కోశాధికారి రాదండి నాగలక్ష్మి, ముఖ్య నాయకులు మెట్టుపల్లి ధర్మయ్య, దాసరి లక్ష్మి, బలగం లావణ్య, కమ్మరి చంద్రయ్య, బుతుకూరి మంజుల, మండల గోలేటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా స్థాయి యోగా ఎంపిక పోటీలు



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 07 (జనం సాక్షి):**స్టేషన్ ఘన్పూర్ మునిసిపాలిటీ పట్టణకేంద్రం లోని మా గార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో సోమవారం వివిధ ఏజ్ గ్రూపులలో యోగ పోటీలను నిర్వహించినట్లు జనగామ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు రాజేంద్రం తెలిపారు. ఈ కార్యక్రమానికి యోగా అసోసియేషన్ రాష్ట్ర పరిశీలకులు బొలిశెట్టి కమలాకర్ హాజరై యోగ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ సాధనతో స్థిరచిత్తం, ప్రశాంతత, శాంతి పొందుతామని, మనసు శరీరాన్ని సంధానం చేసి సమన్వయపరుస్తుం దని, వివిధ జబ్బులు రోగాల బారిన పడకుం డా యోగ కాపాడుతుందని ఆయన తెలిపా రు.జనగామ జిల్లా నూతనంగా ఏర్పడిన కమిటీ అధ్యక్షుడు రాజేంద్రం, కార్యదర్శి చందా సాంబరాజు, కోశాధికారి గోపు నరేష్, ఉపాధ్యక్షురాలు మౌనిక,సంయుక్త కార్యదర్శి సుధాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొంతం కుమార్, తాళ్లపల్లి సంజనా తదితరులను కమలాకర్ పరిచయం చేసేనారు. జనగామ జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి దాదాపు 180 మంది విద్యార్థులు యోగా పోటీల్లో పాల్గొన్నారు.అత్యుత్తమ ప్రతిభను కనబరిచి న విద్యార్థులను ఎంపిక చేసి వారిని ఈనెల 12,13 తేదీల్లో కరీంనగర్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల ను పంపించాల్సి ఉంటుందని రాజేంద్రన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ అన్నెపు సుమలత కుమార్, 9 వ వార్డు కౌన్సిలర్ సౌదర పెల్లి సంపత్ రాజ్, హనుమకొండ జిల్లా యోగ అసోసియేషన్ బాధ్యులు బాల్నేని శ్రీధర్, కిషన్ నాయక్, కిరణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయి కుమార్,దేవ్ సింగ్ రాథోడ్, శ్రీధర్, ఉమాదేవి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతల ముందస్తు అరెస్టు



**తొర్రూరు సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** 15వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా 40లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ ఈరోజు బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది.ఈనేపథ్యంలో తొర్రూరు మండలం లో పోలీసులు అర్ధరాత్రి బీజేపీ నేతలను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.బీజేపి తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, బీజేవైఎం జిల్లా నాయకులు నూకల నవీన్,తూర్పాటి సాయి ముకేష్, తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## సీఐ శ్రీనివాస్ ను సన్మానించిన కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 07 (జనంసాక్షి)** : స్టేషన్ ఘన్పూర్ కు నూతనంగా వచ్చిన సిఐ శ్రీనివాస్ ని సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో సిఐ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడ్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు గట్టు కొటేశ్వర్,గట్టు రంజీత్,సీనియర్ నాయ కులు నక్క పాపయ్య, ఏలీయా, కృష్ణ, గట్టు సురేందర్ గౌడ్, శివ గౌడ్, తాళ్లపల్లి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వినాయకుల నిమజ్జనానికి చెరువులను

## పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట సెప్టెంబర్ 7 ( జనం సాక్షి)** నర్సంపేట మున్సిపల్ పరిధిలోని దామర చెరువు, మాదన్నపేట చెరువులను, సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, టౌన్ సీఐ ముస్క శ్రీనివాస్ . కలిసి పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ . మాట్లాడుతూ రాష్ట్రం తోపాటు నియోజకవర్గంలో సకలానికి వర్షాలు కురవక నియోజకవర్గంలో అధికంగా వర్షపాతం నమోదు కాకపోవడంతో మున్సిపల్ పరిధిలో వినాయకుల నిమజ్జనం కొరకు ఉపయోగించే దామర చెరువు నీటి మట్టం పూర్తిగా అడుగంటడం జరిగిందన్నారు, నవరాత్రులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథులను నిమజ్జనం చేసుకునే కొరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, వినాయకుడి నిమజ్జనాలు సజహావుగా నిర్వహించుకునే కొరకు మాదన్నపేట చెరువులోని కొంత భాగాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు, గ్రామస్తులు మరియు అధికారుల సహకారంతో నిమర్జనానికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా మాదన్నపేట చెరువులో వినాయకుల నిమర్జనాలను చేసుకునే విధంగా చర్యలు చేపడతామన్నారు, అదే విధంగా పర్యవరణానికి, కాలుష్యానికి హాని కలగకుండా మున్సిపల్ పరిధిలో సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని వినాయక నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులను కోరారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ చంద్రమౌళి, స్థానిక కౌన్సిలర్ కొత్తకొండ మేఘన-శ్యాంరాజ్, కౌన్సిలర్లు ముత్తినేని వెంకన్న, బీరం భరత్ రెడ్డి, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, ఎలకంటి విజయ్ కుమార్, సలావుద్దీన్ ఆయూబ్ ఖాన్, పొన్నాల మనీషా-ప్రకాష్, శ్రీరామోజు రోజారాణి, ఇస్లావత్ రామాగోపి నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, 9వ వార్డు అధ్యక్షులు మేరుగు కిరణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, భూక్య గణేష్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఛలో హైదరాబాద్

### జిల్లా నుండి తరలి రావాలని టీజీఈజేఏసీ పిలుపు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లా నుండి ఉద్యోగులు అధికసంఖ్యలో తరలి రావాలని టీజీఈజేఏసీ పిలుపునిచ్చింది. జిల్లా కేంద్రంలో టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ బూరుగు రవి, కన్వీనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సెప్టెంబర్ 10న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని కోరారు. 2023 జూలై 1 నుంచి పెండింగ్ లో ఉన్న పీఆర్సీని మెరుగైన ఫిట్ మెంట్ తో అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లుల పరిష్కారానికి నెలకు రూ.2,000 కోట్లు కేటాయించాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, ఎన్ఈహెచ్ఎస్ ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డీఎంహెచ్ వో మధుసూదన్, దశరథ రామారావు, షఫీ, ఎస్.కె. అబ్బాస్, కుసునపు కిరణ్ కుమార్, నక్క తిరుపతి, మందల రవీందర్ రెడ్డి, పెండ మధుసూదన్, కొత్త కుమార్, తిరుపతి రెడ్డి, సేవా నాయక్, భార్గవ్, సుకుమార్, వంశీ, సునీత, ప్రవీణ్ కుమార్, దేవేందర్, మురళీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మహేశ్వరి, రాజ్ కుమార్, ప్రతాప్, సరోజ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలపై మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందించిన టిఆర్ఎస్ నాయకులు




**ఎల్క్ తుర్తి సెప్టెంబర్ 7 జనం సాక్షి** హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ సూచన మేరకు, ఎల్కతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని మోసం చేస్తోందని అన్నారు. రైతుబంధు సకాలంలో అందించడం లేదని, కాళేశ్వరం నీళ్లతో శ్రీరామ్ సాగర్, ఎల్ఎండీ ప్రాజెక్టులు నింపకుండా నీటిని వృధాగా వదిలేస్తున్నారని, యూరియా బస్తాలకు యాప్ అనుసంధానం చేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే దాకా పోరాడుతామని హెచ్చరించారు. తక్షణమే 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న , మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మాజీ మండల అధ్యక్షులు ఏల్తూరి స్వామి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్ గోడిశాల వినయ్ కుమార్ గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ర్ సెల్ మండల అధ్యక్షులు మదార్, మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, వొడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు మునిగడప లావణ్య, మంకని పద్మ, అంబాల రాజ్ కుమార్, పంజాల యాదగిరి గుండా ప్రతాప్ రెడ్డి, అల్లకొండ రాజు వేముల సమ్మయ్య, బొంకురి కార్తీక్, సురేష్ యాదవ్, నవీన్ రావ్, గునిగంటి రమేష్, రాజేశ్వరరావు, పైడిపల్లి కిరణ్, రాజయ్య, శివాజీ, యూత్ నాయకులు సందేల నరేష్, భగవాన్ గౌడ్, సంద్ర పవన్ కళ్యాణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేల అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 07(జనంసాక్షి):** ఎమ్మెల్యేల అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులను నిరసిస్తూ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. ప్రజా ప్రతినిధులపై పోలీసు చర్యలు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని విమర్శించారు. అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ప్రజల గొంతును నొక్కితే అది మరింత బలంగా వినిపిస్తుందని అన్నారు. ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలను విడనాడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల అరెస్టులకు వ్యతిరేకంగా తమ నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ బాధ్యులు ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా నాగేంద్ర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ



**కాళేశ్వరం , సెప్టెంబర్ 07 , ( జనం సాక్షి ).** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ నాగేంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ నాగేంద్ర స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 గంటలకు వైభవంగా నిర్వహించారు.ఆలయ ఈఓ మహేష్, ధర్మకర్తల సమక్షంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ, అర్చకుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.శ్రీ నాగేంద్ర స్వామి వారికి పలు రకాల అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠను పూర్తి చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనంను కల్పించారు. శ్రీ నాగేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో ఆలయ అధికారులు, ధర్మకర్తలు, అర్చకులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు శ్రీ నాగేంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, సర్పంచ్ వెన్నపు రెడ్డి మోహన్ రెడ్డి,ధర్మకర్తలు గందెసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, అశోక్, శ్రీధర్ రావు, కుమారస్వామి, ఆలయ అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన పెరక సంఘం నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన చెన్నూరి శ్రీనివాస్‌ను పెరక సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. పోలీసు శాఖకు తమ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరక సంఘం నాయకులు భారత శ్రీనివాస్, దిడ్డి శ్రీనివాస్, కర్రె రమేష్, పెరక రాజేష్, కరడే సతీష్, కార్కురి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు వెంటనే అమలు చేయాలి

### కుబీర్ ప్రజావాణిలో అధికారులకు బీఆర్ఎస్ వినతి



**కుబీర్, సెప్టెంబర్ 7, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజుల పాలన పూర్తి చేసుకున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కుబీర్ మండల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. 100 రోజుల్లోనే అన్ని హామీలను నెరవేరుస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, వెయ్యి రోజులు దాటినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం, స్కూటీలను తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతాంగానికి రైతు భరోసా, నిరంతర ఉచిత విద్యుత్, రైతు కూలీలకు ఏడాదికి రూ. 12,000 సాయం అందించాలన్నారు. అర్హులైన నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు, నిరుద్యోగ భృతిని చెల్లించాలని, ఇల్లే లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను కోరారు. ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం సరికాదని, తక్షణమే ప్రభుత్వం తమ 420 హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు గంధం పోశెట్టి, పుప్పాల పీరాజి, మాజీ సర్పంచ్ జీ బాబు, ఎస్సీ సెల్ ఎంపాల్కర్ నగేష్, దత్తాత్రి, హన్మండ్లు, దేవన్న, సుభాష్, ధన్గరి నాగేష్, పోతన్న, దొంతుల దేవిదాస్, పల్సి రాజన్న, భోజరం పటేల్, ఆరెల్లి పోతన్న తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ప్రజావాణిలో వినతి




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఎంపీడీఓ మహేందర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు □2,500 ఆర్థిక సాయం, 500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు కూలీలకు ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లు, గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం, యువ వికాసం, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు హామీ ఇచ్చిన విద్యా సౌకర్యాలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెంచుతామని చెప్పిన పెన్షన్లు తదితర హామీలన్నింటినీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు హామీలు ఇవ్వడం కాదు, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా 22ఏ నిషేధిత జాబితా సవరించి, రైతులకు క్రాఫ్ లోన్స్ ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో తక్షణమే నిషేధిత జాబితా నుండి రైతుల భూములను తొలగించాలని, ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గొమాస శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సుభాష్ రావు, కొమ్మెర లక్ష్మణ్, సర్పంచ్ సింగతి రాజేష్, కొప్పుల అశోక్, చల్లూరి వెంకటేష్, రత్నం సోమయ్య, రామ గౌని అశోక్ గౌడ్, పాయవేణి మల్లేష్, కుక్క రామచందర్, కారుకూరి వెంకటేష్, పొలవేణి శ్రీనివాస్, గంధం తిరుపతి, కొత్తపల్లి మహేందర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, జిల్లెపెల్లి వెంకటస్వామి, మాడ గోపాల్, చంద్రమౌళి, ఆవుల శ్రీనివాస్, మోట పలుకుల రాజశేఖర్, రంగ మల్లేష్, బత్తుల రమేష్, భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 07(జనంసాక్షి):** ఎమ్మెల్యేల అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులను నిరసిస్తూ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. ప్రజా ప్రతినిధులపై పోలీసు చర్యలు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని విమర్శించారు. అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ప్రజల గొంతును నొక్కితే అది మరింత బలంగా వినిపిస్తుందని అన్నారు. ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలను విడనాడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల అరెస్టులకు వ్యతిరేకంగా తమ నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ బాధ్యులు ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



**తాండూర్, సెప్టెంబర్ 07(జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలను డిమాండ్ చేస్తూ హైదరాబాద్ 'ఛలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బీజేపీ శ్రేణులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తెలంగాణవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల విడుదల కోసం బీజేపీ సోమవారం (సెప్టెంబర్ 7, 2026) నాడు ఈ అసెంబ్లీ ముట్టడి ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. : బీజేపీ జిల్లా కార్యదర్శి రామ గౌని మహేందర్ గౌడ్ పోలీసుల చర్యను తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అణచివేస్తోందని విమర్శించారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ వద్దకు చేరుకోవడానికి ప్రయత్నించిన పలువురు బీజేపీ ముఖ్య నేతలను మరియు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో తరలివెళ్తున్న వేలాది మంది కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## డీజేలపై నిషేధం -- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### బచ్చన్నపేట ఎస్సై ఏ శ్రీకాంత్



**బచ్చన్నపేట సెప్టెంబరు 7 ( జనం సాక్షి):** బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డీజేలు వినియోగంపై ఉన్న నిషేధాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్థానిక ఎస్సై ఏ శ్రీకాంత్ అన్నారు. సోమవారం డీజే యజమానులతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేసినట్లయితే సంబంధిత వ్యక్తులు, నిర్వాహకులు డీజే ఆపరేటర్లపై చట్టపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు డీజే పరికరాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో డీజే ఆపరేటర్లకు ఎస్సై ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించకుండా ఉండేందుకు బైండోవర్ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులకు సహకరించాలని సూచించారు

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి)** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమానికి బీజేపీ పిలుపునివ్వగా బెల్లంపల్లి పట్టణ బీజేపీ నాయకులను వన్ టౌన్ పోలీసులు సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, సీనియర్ నాయకులు గోవర్ధన్, యుగంధర్, అరవింద్, నరసింగరావులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందని విమర్శించారు.

## వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ భవేశ్ మిశ్రా.. ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 7: (జనంసాక్షి )**రానున్న వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వినాయక ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని మతాల పండుగలను సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. విద్యుత్ వైర్లను సరిచేసి ప్రమాదాలు నివారిస్తామని, పారిశుద్ధ్య చర్యలు చేపడతామని తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, శోభాయాత్రకు ఇబ్బందులు లేకుండా రోడ్లపై గుంతలను పూడ్చుతామని చెప్పారు. ఉత్సవ నిర్వాహకులు అధికారులకు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ.. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డీఎస్పీ శ్రీనివాస్, ఆర్డీవో దేవీదాస్, పీస్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## 420 హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఆర్డీఓ ఉమారాణికి వినతిపత్రం



**నర్సంపేట సెప్టెంబర్ 7 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి నోడల్ అధికారి ఆర్డీఓ ఉమారాణికి అన్ని మండల కేంద్రంలో ఎంపీడీవో వినతి పత్రాలు అందజేసినట్టు నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్రావు. మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.. పాల్గొన్నారు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలూ 420 హామీలు అమలు చేయాలని ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా ఎన్ని నెరవేర్చారు ఎన్ని హామీలను గాలికి వదిలేశారు అనే ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి , మండిపడ్డారు. ఆ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి.. ప్రజల ఓట్లను సంపాదించుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. 420 హామీలు ఇచ్చి.. 1000 రోజులు గడిచినా ప్రజలకు చూపించడానికి ఒక్క గొప్ప పథకం కూడా లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని విమర్శించారు. అలాగే నర్సంపేట నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం లేదని విమర్శించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది ప్రజల మధ్య ఉండి సమస్యలు పరిష్కరించడానికి. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కాలం వెళ్లదీస్తున్నారు. నియోజకవర్గంలో రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత, పేదలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాం. రైతుకు రైతుబంధు, రైతుబీమా.. 24 గంటల ఉచిత విద్యుత్.. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్.. మహిళలకు సంక్షేమ పథకాలు.. పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోంది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలే ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు.. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎక్కడ 420 హామీల్లో ఎన్ని అమలు చేశారు 1000 రోజుల్లో ప్రజలకు ఏం ఇచ్చారు అని నిలదీశారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావచ్చు.. కానీ ప్రజల ప్రశ్నల నుంచి తప్పించుకోలేరు. హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ఇది కేవలం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కాదు.. హామీలు నమ్మి మోసపోయిన ప్రతి ఒక్క ప్రజానీకం పోరాటం! చేస్తారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. లేనిపక్షంలో ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 07(జనం సాక్షి) :** చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి సంతోష్, మండల యూత్ నాయకుడు తాళ్లపల్లి క్రాంతి కుమార్ వాళ్ల తండ్రి తాళ్లపల్లి రమేష్ మృతిచెందడం జరిగింది.విషయంతెలుసుకు న్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గ్రామానికి చేరుకుని మృతుడు తాళ్లపల్లి రమేష్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుం బ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య తో పాటు చిల్పూర్ మండల ఇంచార్జ్ మాలోతు రమేష్ నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు,మండలనాయకులు మారపాక రమేష్,ఆరూరి మాధవ్, చందర్, రంజిత్, గద్దమీది మహేందర్, చుక్క రాజేష్, తాళ్లపల్లి హరిశంకర్, తాళ్లపల్లి చిన్న సమ్మయ్య, తాళ్ల పల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంకై ధర్నాకు తరలిరావాలి



**మంగపేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య వేదిక మండల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 10వ తేదీన హైదరాబాదులో నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం అందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కన్వీనర్ చందా భద్రయ్య, కో-కన్వీనర్లు మాలోతి రాజు, జబ్బ రవి, కార్యవర్గ సభ్యులు మద్దెల నాగేశ్వరరావు, నాలి రాంబాబు, ఆగబోయిన వెంకటేశ్వర్లు, సనప శ్రీధర్, తేజావత్ సూక్య, సలహాదారు ములకల వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్లు మాట్లాడుతూ 30 లక్షల మంది విద్యార్థులకు చెల్లించాల్సిన 14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్‌ను ప్రభుత్వం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ గత వారం రోజులుగా కలెక్టరేట్ల నుంచి ఆర్డీవో, ఎంఆర్వో కార్యాలయాల వరకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు. ఇంటెలిజెన్స్ విభాగం ప్రభుత్వానికి నివేదిస్తున్నా ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరి సిగ్గుచేటన్నారు. రైట్‌టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009 ప్రకారం ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సి ఉన్నా అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌తో సంబంధం లేకుండా విద్యార్థుల సర్టిఫికెట్లను ఉచితంగా జారీ చేసేలా జీవో విడుదల చేయాలని, ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్‌లు, ఉచిత విద్య, హాస్టళ్ల నిర్వహణపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల సనత్, ఎంజేఏస్ కన్వీనర్ పర్లపెల్లి వంశీ మహారాజ్, నాయకులు చిట్యాల శ్రీనివాస్, పుల్ల అశోక్, శీలపాక హరీష్, కండె రవి, నద్దునూరి రాజు కుమార్, రత్న రమేష్, గుండ్ల ఓంకార్, పంగ మహేష్, మంద ప్రవీణ్, మేకల ఓంకార్, బోనగిరి తేజ, ఎర్రబెల్లి శ్రవణ్, మౌర్య జన్నే జనార్ధన్, కొర్రి అశోక్, వంగపండ్ల రాజయ్య యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విడిసి పేరుతో అధికారులను తప్పుదోవ పట్టించారా?

- గ్రామసభ లేకుండానే నకిలీ తీర్మానాలా?
- బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.



**కాటారం సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** మేడిపల్లి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించకుండానే విడిసి కమిటీ ఏర్పాటు చేసినట్లు చూపిస్తూ తప్పుడు తీర్మానాలు, అనుమానాస్పద సంతకాలతో పత్రాలు సృష్టించి ఐటిడిఏ , పంచాయతీరాజ్ అధికారులను తప్పుదోవ పట్టించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య ఐటిడిఏ ఎటురునాగారం ప్రాజెక్ట్ అధికారికి ఫిర్యాదు చేశారు. విడిసి ఏర్పాటుకు సంబంధించిన పత్రాలపై సమగ్ర విచారణ చేపట్టడంతో పాటు, అనుమానాస్పదంగా ఉన్న సంతకాలపై ఫోరెన్సిక్ పరీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. ఫోర్జరీ, తప్పుడు పత్రాల సృష్టి, అధికారులను తప్పుదోవ పట్టించడం, ప్రజాధన దుర్వినియోగం జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజనుల హక్కులకు భంగం కలిగినట్లు నిర్ధారణ అయితే ఎస్సి, ఎస్టి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని, సర్పంచ్ అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలితే చట్టప్రకారం పదవి నుంచి తొలగించే చర్యలు చేపట్టాలని పిఓను కోరారు. ఈ సందర్భంగా భూమయ్య వెంట మాజీ సర్పంచ్ చింతల సుధాకర్, గ్రామస్థుడు అప్పాల భూమేష్ యాదవ్ ఉన్నారు.

## ఆలయ పునర్నిర్మాణ పనులు పరిశీలించిన సబ్ కలెక్టర్



**కాళేశ్వరం , సెప్టెంబర్ 07 , ( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలోని శ్రీ ఆది ముక్తీశ్వర స్వామి దేవాలయం వద్ద బాలాలయంలో ఏర్పాటుచేసిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని కాటారం సబ్ కలెక్టర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సౌరబ్ శర్మ సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు మర్యాద పూర్వక స్వాగతం పలికి ఆది ముక్తేశ్వర స్వామి ఆలయ దర్శనం చేయించారు. బాలాలయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు .ఆయనను ఆలయ కార్యనిర్వాహాధికారి ఎస్ .మహేష్ స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు. అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులను ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్ సబ్ కలెక్టర్ కు పనుల పురోగతిని వివరించారు. పనులు త్వరగా పూర్తి చయాలని సబ్ కలెక్టర్ కాంట్రాక్టర్లకు సూచించారు .ఆయన వెంట మహాదేవపూర్ ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి, ఆర్ అండ్ బి డీఈ దేవేందర్ తదితరులు ఉన్నారు.

# గణేష్ మండపాల్లో విద్యుత్ భద్రత పాటించాలి

## విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

## ఏ ఈ మహేష్



**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):**గణేష్ పండుగ సందర్భంగా మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎంపీటీసీఎల్) తరఫున ఏ ఈ మహేష్ పలు సూచనలు చేశారు. మండపాల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, లైటింగ్ తదితర అంశాల్లో నిబంధనలు పాటించాలని పేర్కొంది. విద్యుత్ భద్రతపై అవగాహన కల్పిస్తూ సంస్థ 18 కీలక సూచనలను వెల్లడించింది.మండపాలకు విద్యుత్ లైన్ కింద లేదా విద్యుత్ లైన్‌కు సమీపంలో పందిళ్లు ఏర్పాటు చేయకూడదని సూచించింది. మండపాలకు విద్యుత్ కనెక్షన్‌ను శాఖ సిబ్బంది ద్వారా మాత్రమే తీసుకోవాలని, స్తంభాలు ఎక్కి స్వయంగా కనెక్షన్లు తీసుకోరాదని స్పష్టం చేసింది. మండపాల్లో జూజదీ, వీజదీలు ఏర్పాటు చేయడంతో పాటు సరైన ఎర్తింగ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని తెలిపింది.వైరింగ్‌కు నాణ్యమైన, ప్రమాణాలు కలిగిన కేబుళ్లను మాత్రమే ఉపయోగించాలని, ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలని సూచించింది. లూజ్ వైరింగ్, దెబ్బతిన్న తీగలు, ఓవర్‌లోడ్ కనెక్షన్ల వల్ల షార్ట్‌సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. మండపాల్లోని విద్యుత్ ఏర్పాట్లను ప్రతిరోజూ పరిశీలించాలని సూచించింది .విద్యుత్ స్తంభాలు, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో మండపాలు ఏర్పాటు చేయరాదని, విద్యుత్ తీగలకు సమీపంలో ఇనుప వస్తువులు, అలంకరణ సామగ్రి ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. పిల్లలను విద్యుత్ తీగలు, స్తంభాలు, ఇతర ప్రమాదకర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలని సూచించింది.మండపాల వద్ద విద్యుత్ ప్రమాదం సంభవించినా, విద్యుత్ తీగలు తెగిపడినా వాటిని తాకకుండా వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని ం+చీూణజూ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో 1912 నంబర్‌కు లేదా సమీప ఫ్యూజ్ ఆఫ్ కాల్ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని కోరింది.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి , సెప్టెంబర్ 7, జనం సాక్షి** :ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి .చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం యాపల్ ప్రాంతానికి చెందిన గాజుల ఈశ్వరి తన భర్త చనిపోయారని, దినసరి కూలీగా పనిచేస్తూ తన పిల్లలను పోషించుకుంటున్నానని నిరుపేద అయిన తనకు రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం తెలంగాణ నగర్ కు చెందిన బి.కస్తూరి తన ఇంటి ముందు ఉన్న విద్యుత్ స్తంభానికి ఏర్పాటుచేసిన సపోర్టు వైరు ప్రమాదకరంగా ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన గడ్డం ముకుందర్ రెడ్డి తనకు గల వ్యవసాయ భూమిని ఎల్లంపల్లి ప్రాజెక్టులో రికార్డు నుండి తొలగించారని, రైతుబంధు, రుణమాఫీ రాకపోవడంతో నష్టపోతున్నానని, రికార్డులు సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్సెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కల్లు సునీత తాను నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన పూసం రత్తుబాయి తాను జి.ఎన్.ఎం. పూర్తి చేశానని, చందారం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తల సేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మ తమ దరఖాస్తులో ప్రతినెల 1 వేయి యూనిట్ల రక్తం సేకరించే విధంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి వార్షిక రక్తదాన క్యాలెండర్ రూపొందించడంతో పాటు ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం విద్యానగర్ కు చెందిన మాచర్ల చైతన్య తాను విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తున్నానని, ఆర్డర్ కాపీ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి

## రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 7, జనం సాక్షి:**జిల్లాలో చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా అన్నారు.సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి ఎ.ఈ.ఆర్.ఓ.లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ... ఎస్ఐఆర్-2026 లో భాగంగా జిల్లాలో 1 లక్షా 70 వేల మ్యాపింగ్ కాని, అనమోలీస్ ఓటర్ల సంబంధిత నోటీసులు జనరేట్ చేయడం జరిగిందని, జనరేట్ చేసిన 1 లక్షా 10 వేల నోటీసులు పంపిణీ చేసి, మిగిలిన 60 వేల నోటీసులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3 ఈ.ఆర్.ఓ. లు, 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు, అదనంగా కేటాయించబడిన 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు ఎస్ ఐ ఆర్ సంబంధిత క్లెయిమ్స్ ఉ అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన 11 డాక్యుమెంట్లలో నుంచి మాత్రమే సంబంధిత ఓటర్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నోటీసుల జారీ, సంబంధిత డాక్యుమెంట్ల సమర్పణ తదితర అంశాలపై మరొకసారి శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.లఅర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి ఎ ఈ ఆర్ ఓ లు, అదనపు ఎ ఈ ఆర్ ఓ లతో ఎస్ ఐ ఆర్- 2026 ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నస్పూర్ లో గల 250, 251, 252, 253 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయినిగా జి.రజితా రాణి



**నెన్నెల, సెప్టెంబర్ 7 (జనం సాక్షి)** నెన్నెల మండలం మైలారం ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న జి.రజితా రాణికి మండల ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారం లభించింది. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నెన్నెల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆమెకు పురస్కారాన్ని అందజేశారు.విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ విద్యాభివృద్ధికి అందిస్తున్న సేవలను గుర్తించి ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి తెలిపారు. పురస్కారం అందుకున్న రజితా రాణిని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సహచరులు అభినందించారు. ఆమె కుటుంబ సభ్యులు, జీవిత భాగస్వామి పైడాకుల రవి, పిల్లలు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అవార్డు గ్రహీతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెన్నెల్లో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



**నెన్నెల, సెప్టెంబర్ 7 (జనం సాక్షి )**నెన్నెల: విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.15 వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా నెన్నెల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మండల అధ్యక్షుడు అంగాల శేఖర్, మాజీ మండల అధ్యక్షుడు శైలేందర్ సింగ్ ఠాకూర్, నల్ల రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## ప్రజావాణిలో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల పాలన పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ లక్ష్మణ్ చందా మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రూ.4 వేల పింఛన్, ఆటో కార్మికులకు రూ.12 వేల సాయం వంటి హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని, హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ జహీరుద్దీన్, పార్పల్లి మాజీ సర్పంచ్ రాజు, పీచరా మాజీ సర్పంచ్ భూమేష్ , మహేష్, ఎర్రపోతన్న, పందరి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 7(జనంసాక్షి):** ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి మెరుగైన పౌర సేవలు అందించడమే బల్దియా ప్రధాన లక్ష్యమని కమిషనర్ టి.వెంకన్న అన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం, జాప్యాన్ని సహించేది లేదని అధికారులను స్పష్టం చేశారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత విభాగాలకు పంపించి, అధికారులు పరస్పర సమన్వయంతో, మానవతా దృక్పథంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. గత వారం ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని విభాగాల వారీగా కమిషనర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కేవలం దరఖాస్తులు స్వీకరించే వేదికగా కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే సమర్థవంతమైన వేదికగా ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు .ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు విభాగాల వారిగా.. టౌన్ ప్లానింగ్ 37,ఇంజినీరింగ్ 30,ఆరోగ్యం, పారిశుధ్యం 07,రెవెన్యూ 9,నీటి సరఫరా 4,ఎలక్ట్రికల్ 1,మొత్తంగా 88 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం

## మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7 ( జనం సాక్షి):** మండల ఉత్తమ ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారిని మానుపాటి పాపమ్మ అవార్డులను అందించి ఘనంగా సన్మానించారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వేంకటేశ్వరరావు, ఉమాదేవి, సురేష్ , రవీందర్, కట్టస్వామి, మంజుల రాణి, కుమారస్వామి, ఈర్య, సునీత, వేద ప్రకాష్, సత్య పూర్ణిమ, రాజు అనే ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తేజావత్ జయ, అంగోతు భద్రయ్య, పెద్ది వెంకటేశ్వరరావు, ఈదునూరి రవీందర్ రెడ్డి, సురేష్, పోలెపల్లి రవి, ఇల్ల సూరయ్య, కట్ట స్వామి, రవీందర్, బానోతు వెంకన్న, సుధాకర్ రెడ్డి, జ్యోతి, వేద ప్రకాష్, ఉమాదేవి, సత్య పూర్ణిమ, సునీత, మంజుల రాణి, రాజు, రమేష్, సత్యనారాయణ, రమణయ్య, మాధురి, ఉమా శంకర్, శ్రీనివాస్, ఎంఆర్సి సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 2 వేల మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, రసాయన రంగుల వినియోగం వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమవుతాయని, జలచరాలు చనిపోయి నీటి నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. మట్టి విగ్రహాలు పర్యావరణానికి అనుకూలమని, నీటి వనరుల పరిరక్షణకు దోహదపడతాయన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, పండుగలతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మట్టి గణపతుల ఏర్పాటుపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, ఆర్డీవో హరికృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ శ్రీకాంత్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 75 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేశామని, నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యలను వారంలోగా పరిష్కరించి చేపట్టిన చర్యల వివరాలను సంబంధిత పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, ఆర్డీవో హరికృష్ణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధులు చింతన చెందకుండా సంతోషంగా గడపాలి

## న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ వృద్ధాశ్రమాల సందర్శన




**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 07 (జనం సాక్షి)** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల కార్యాచరణలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - వరంగల్, కార్యదర్శి కందుకూరి.పూజ రంగశాయి పేట లోని ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమము" ను మరియు మమునూరు లోని సాయి ఓల్టేజ్ హోమ్ లను సందర్శించి, వృద్ధులకు వర్తించే న్యాయ సేవల గురించి, న్యాయ సేవాధికార సంస్థల విధులు గురించి వివరించి, వృద్ధులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - వరంగల్, కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి పూజ వృద్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ "వృద్ధులు వారికి వర్తించే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. "తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం - 2007" గురించి వివరించి, వృద్ధుల వ్యక్తిగత సమస్యలను, ఆరోగ్య సమస్యలను గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని వృద్ధులు చింతన చెందకుండా, తమ అనుభవాలను, సంతోషాలను ఇతరులతో పంచుకుని, జీవితాన్ని సంతోషంగా గడపడానికి ప్రయత్నించాలి అని తెలిపారు. ఆహార పదార్థాలతో పాటు పండ్లు, ఔషధాలు తప్పనిసరిగా తీసుకున్నట్లయితే ఆరోగ్య సమస్యలు తలెత్తవు అని తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు వృద్ధులకు అందించే సేవలను గుర్తించి, నిర్వాహకులను అభినందిస్తూ, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలి అని, వారి ఆరోగ్య విషయాలలో శ్రద్ధ కనబరిచి, వైద్య చికిత్సలు అందజేయాలని తెలిపారు. ఎటువంటి న్యాయ సలహాల కైననూ, సేవల కైననూ, ఎప్పుడైనా న్యాయ సేవాధికార సంస్థల ను సంప్రదించి, న్యాయ సేవల ను పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు లావణ్య, రాజేంద్ర ప్రసాద్ తదితరులు మరియు మంది వృద్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సాయి వృద్ధాశ్రమం లో ఉచిత వైద్య పరీక్షలు మరియు ఎలాగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# ఎమార్పీఎస్ మండల నూతన కమిటి ఎన్నిక



**పాలకుర్తి, సెప్టెంబర్ 07(జనంసాక్షి)** ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడుగా పాలకుర్తికి చెందిన ఎడవెల్లి సోమచందర్ ఎన్నికైనట్లు ఆ సంఘం జనగామ జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా బోడ సునీల్ హాజరయ్యారు. అనంతరం మండల నూతన కమిటి ఎన్నిక కాగా అధికార ప్రతినిధిగా పసులాది అశోక్, ప్రధాన కార్యదర్శిగా జలగం అనిల్, ఉపాధ్యక్షులుగా గాయాల నాగార్జున, పసులాది అనిల్, కార్యదర్శిగా బస్కుల సుధాకర్, గాదపాక రవికుమార్, కోశాధికారిగా బురుకల యాకయ్య ఎన్నికైనట్లు సునీల్ మాదిగ తెలిపారు.

# దాతృత్వానికి నిలయం చిలుకోడు

## వైకుంఠధామంలో శివుని విగ్రహ ఆవిష్కరణ



**డోర్నకల్: సెప్టెంబర్ 7 (జనం సాక్షి)::**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామం సరికొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.వైకుంఠధామాన్ని ఒక పవిత్ర క్షేత్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో సర్పంచ్ రాయల వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రజలంతా ఒకతాటిపైకి రావడం విశేషం.అమెరికాలో స్థిరపడినకొలిపాక కిషోర్ నేహా,నాగేశ్వరరావు గంగ దంపతులు దివంగత కొలిపాక రాములు లక్ష్మి జ్ఞాపకార్థం శివుని విగ్రహాన్ని అందజేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తొలుత విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్వో రాఘవరెడ్డి,స్థానిక సర్పంచ్ రాయల వెంకటేశ్వర్లు,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ భానులు వైకుంఠధామ ఆవరణలో పర్యావరణ పరిరక్షణకు పిలుపునిస్తూ మొక్కలు నాటారు.స్మశాన వాటికలు ఆహ్లాదకరంగా ఉండాలని అందుకోసం ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు.అనంతరం అతిథులు,వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శివుని విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రతిష్ఠాపన:మొక్కలు నాటిన అనంతరం అతిథులు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శివుని విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి చిలుకోడు గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.శివనామ స్మరణతో వైకుంఠధామ ప్రాంగణమంతా మారుమోగింది. గ్రామస్తులంతా కలిసికట్టుగా, ఎంతో క్రమశిక్షణతో ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడంపై ఎమ్మార్వో రాఘవరెడ్డి దాతలను, స్థానిక ప్రజలను ప్రత్యేకంగా అభినందించారు.ఉపసర్పంచ్ రమణబోయిన రాజు, కాడెం ప్రశాంత్,కొలిపాక రమేష్, నరసయ్య,వార్డు ప్రతినిధులు మంద కళ్యాణి,పొన్నం నవ్య,నక్క నాగన్న,బడేటి శ్రీను,జోగి అశోక్,దడిగల సుధాకర్,రాచకొండ వినోద్,శ్రీను,లిటిల్ మైండ్ స్కూల్ రెస్పాండెంట్ గోగుల మల్సూర్,జరుపుల వెంకన్న,నూకల ఉపేందర్,అనంతుల ఉపేందర్,కాడెం బాబు,సమ్మెట శ్రీనివాస్,గవిని సత్యనారాయణ,హై స్కూల్ హెచ్ఎం పద్మ,రాములు,ఏఈఓ అవినాష్ తదితరులున్నారు.

# తాటికొండలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 07 (జనం సాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో పెండింగ్ లోఉన్న రోడ్డుపనులను వెంటనే చేపట్టి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని సిపిఎం మం డల కార్యదర్శి మునిగెల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటికొండ గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు మారపాక మధు అధ్య క్షతన, సిపిఎం శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగాహాజరైన ముని గెల రమేష్ మాట్లాడుతూ, ఘన్పూర్ నుంచి తాటికొండ వరకు చేపడుతున్న రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంబం ధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవా ణా సౌకర్యం కల్పించాలని కోరారు.గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, ముఖ్యం గా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు ఇళ్ల ముందు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. వర్షాలు కురిసిన సమయంలో సమస్య మరింత తీవ్ర మవుతోందని, ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందు లు కలిగే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలను నిర్మించి, పారి శుధ్య సమస్యను శాశ్వతంగా పరిష్కరించాల ని డిమాండ్ చేశారు. తాటికొండ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం సక్రమంగా లేదని అన్నారు. ఒకరోజు బస్సు వస్తే మరోరోజు రాని పరిస్థితి ఉండటంతో విద్యార్థులు, మహి ళలు, ఉద్యోగులు, ప్రజలు మండల కేంద్రం, జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సు సర్వీసులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారో త్సవాలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి సిద్దుల సుదర్శన్, నాయకులు మారపాక మధు,ఉమ్మగొని రాజు,గాజుల రమేష్, అనం తపురం బుచ్చయ్య, ప్రతాపగిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 07(జనం సాక్షి):**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం, డిఆర్ఓ నాగలక్ష్మి, న్యాయ సేవ సంస్థ ప్రతినిధి ఆనంద్ కుమార్, అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి సిఫారసు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రక్రియలో ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.ప్రజావాణికి వచ్చే అర్జీదారులు తమ దరఖాస్తును స్పష్టమైన అక్షరాలతో రాయాలి. వినతిపత్రంలో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ తప్పనిసరిగా పేర్కనాలని,సమస్యకు సంబంధించిన అవసరమైన ధృవీకరణ పత్రాలు (ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం మొదలైనవి) నకళ్లను అర్జీకి జత చేయాలని ప్రజావాణి నిర్వహించే రోజున (ప్రతి సోమవారం) ఉదయం 10:30 గంటల లోపు పేరు నమోదు చేసుకోవాలన్నారు, టోకెన్ ప్రాతిపదికన మాత్రమే అధికారులను కలవాల్సి ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించి, సహకరించాలి.పాత దరఖాస్తులు: ఇదివరకే దరఖాస్తు చేసుకుని ఉంటే, ఆ పాత దరఖాస్తు లేదా ఐడీ నంబర్‌ను కొత్త అర్జీతో పాటు సమర్పించాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల ముఖ్య అధికారులు ప్రజావాణికి ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తప్పనిసరిగా హాజరుకావాలి. అత్యవసర పరిస్థితి ఉంటే మినహా ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు కాకూడదు.త్వరితగతిన పరిష్కారం: స్వీకరించిన అర్జీలను, నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్కరించాక్షేత్రస్థాయి పరిశీలన: సమస్య తీవ్రతను బట్టి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి స్వయంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. దరఖాస్తుపై తీసుకున్న చర్యలు లేదా తిరస్కరించడానికి గల సరైన కారణాలను అర్జీదారునికి లిఖితపూర్వకంగా లేదా ఎస్ఎమ్ఎస్ ద్వారా తెలియజేయాలనీ,ఆన్‌లైన్ స్టేటస్ అప్‌డేట్: ప్రజావాణి పోర్టల్‌లో అర్జీల స్థితిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు..వివిధ విభాగాలకు చెందిన మొత్తం (144) దరఖాస్తులు వచ్చాయని, సంబంధిత విభాగాలకు తగు చర్య నిమిత్తం వెంటనే పంపడం జరిగిందని అన్నారు.అంతకముందు నారాయణపురం గ్రామస్తులు దారావత్ రవి నాయక్, యమునా సర్పంచ్, కైక, వెంకట్ రెడ్డి, సుమన్, శ్రీలత లకు పట్టాదార్ పాస్ బుక్కులు అందజేశారు,ఈ కార్యక్రమంలో అని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 7, జనంసాక్షి::**వానాకాలం 2026-27 సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కొరకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మెప్మా, డి సి ఎం ఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వానాకాలం 2026- 27 కు సంబంధించి జిల్లాలో అవసరమైన గోదాములను గుర్తించి సిద్ధం చేయాలని, సంబంధిత ఏజెన్సీ లతో సన్నాహక సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల రీ కన్ఫేషన్ త్వరితగతిన పూర్తి చేయించాలని, వానాకాలం సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆన్ లైన్ ప్రకారం ట్రక్ షీట్స్ జనరేషన్, గోనె సంచుల నిర్వహణ, లారీలకు జియో టాగింగ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలనీ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ ,07,(జనంసాక్షి).** జిల్లాలో అర్హు లైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళు అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అన్ని మండలాల ఎంపిడివోలతో సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గుర్తించిన లబ్ధిదారుల వివరాలు ఎంపీడీవోల లాగిన్ ల నుంచి పై స్థాయికి వెంట వెంటనే పంపాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లు త్వరిత గతిని పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. సాంకేతిక సమస్యలు ఏవైన ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి):**బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సోమవారం ట్రాయ్ సంస్థ నుంచి విద్యార్థుల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు కన్జ్యూమర్ సంస్థ గురించి, సైబర్ నేరాల గురించి ఆర్ ప్రభాకర్ మోటివేషన్ క్లాసు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆవునూరి అంజయ్య మాట్లాడుతూ నేటి తరుణంలో సమాజం సైబర్ నేరాల పైన కొంత అవగాహన కలిగి ఉండాలని కళాశాల విద్యార్థులు ఈ క్లాసును సద్వినియోగం చేసుకొని సెల్ఫోన్ వినియోగం, నెట్వర్క్ సమస్యలు, రాంగ్ కాల్స్, జంపుడు కాల్స్ పై వస్తున్నటువంటి సమస్యల నివారణకు చర్యలు తెలుసుకోవాలన్నారు. ట్రాయ్ గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమయ్య, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధి జిటిఓ సున్నం కుమార్, జియో ఆఫీస్ వంశీ కృష్ణ, జియో టీం లీడర్ అవినాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల పోషణ, ఆరోగ్యం--భద్రతకు అంగన్‌వాడీ కేంద్రాలు కీలకం

## గంగారం గ్రామంలో పోషణపై అవగాహన కార్యక్రమం



**కాటారం సెప్టెంబర్ 7( జనం సాక్షి ):** కాటారం మండలం గంగారం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారిణి సూచనలతో, సీడీపీవో శ్రీమతి రాధిక , సూపర్‌వైజర్ శ్రీమతి వీణ ఆధ్వర్యంలో డిహెచ్ ఎడబ్ల్యూ ద్వారా బాలికలు, మహిళలు మరియు చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మహిళ సాధికారత కోఆర్డినేటర్ క్రిష్ణ మాట్లాడుతూ బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు చిన్ననాటి నుంచే పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమన్నారు. పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు పోషకాహారం అందించే కేంద్రాలుగా మాత్రమే కాకుండా బాలికల ఆరోగ్యం, హక్కులు, విద్య, భద్రత మరియు సాధికారతకు మార్గదర్శక కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు. సూపర్‌వైజర్ వీణ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలపై తల్లిదండ్రులు, లబ్ధిదారులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. బాలికల ఆరోగ్యం, విద్య, భద్రతతో పాటు బాల్యవివాహాల నివారణకు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు టీ హెచ్ ఆర్ రేషన్ పంపిణీ చేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీమతి వీణ, మహిళ సాధికారత కోఆర్డినేటర్ క్రిష్ణ, జెండర్ స్పెషలిస్టులు అనూష, మమత, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, గర్భిణీలు, బాలింతలు మరియు బాలికలు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

## ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతి



**నడి కూడ సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల వైఫల్యాలపై పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికుడ మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు. నడికుడ మండలంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణకు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కిందని 420 హామీల అమలులో వైఫల్యం.. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**చిట్యాల, సెప్టెంబర్07( జనం సాక్షి):** అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడంతో పాటు కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చిట్యాలలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలకు పాల్పడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నంత మాత్రాన తమ పోరాటం ఆగదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడతామని అన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గంగా ఉందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని గొర్రె సాగర్ ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దామెర రాజు, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, చిలుముల రమణాచారి, మర్రి నరేష్, వేముల హరీష్, వేముల శ్రీను, ఏలగొండ తిరుపతి, అన్నం సంతోష్, వైనాల శ్రీనివాస్, పాసిగంటి రవీందర్, ఎలామాద్రి సుమన్, ఎలాగొండ కోటేశ్వరరావు, పర్లపెల్లి భద్రయ్య, బుట్టి ఉపేందర్, సాదా లక్ష్మణ్, కట్కూరి రాజేందర్, కానుగుల కొమురయ్య, అలీ పాషా, నల్ల అశోక్, పోషాల అరవింద్, మేదరి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద వారి సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

## టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల సెప్టెంబర్ 07 జనంసాక్షి** టేకుమట్ల మండలశీలో గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు రాఘవపూర్. ఆరేపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశాల్లో పాల్గొన్న కోటగిరి సతీష్ గౌడ్..రాఘవపూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి మానస చంద్ర శేఖర్. అరెపల్లి గ్రామానికి చెందిన అల్లం కోమల నర్సింగం. దంపతులు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకుని నూతన గృహప్రవేశ కార్యక్రమంలో నాయకులతో కలిసి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కోటగిరి సతీష్ గౌడ్. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న మాకు సొంత ఇంటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి ప్రజాప్రభుత్వానికి ఎల్లపుడు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మాదం కొంరయ్య. జిల్లా యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్. రాఘవపూర్ సర్పంచ్ అంబాల కిరణ్. ఆరేపల్లి సర్పంచ్ కుర్రె మల్లయ్య. మండల నాయకులు కోరే చందు. గ్రామశాఖ అధ్యక్షుడు గజ్జి రమేష్. యూత్ అధ్యక్షుడు భాషవేణి రాజేందర్. తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాత మధుని బర్తరఫ్ చేయాలి

- మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7 ( జనం సాక్షి):** దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుని తక్షణమే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేపట్టి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసి దళిత సమాజాన్ని అవమానించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుని తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు అసెంబ్లీ ముందు ధర్నా చేపట్టిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోలీసుల పట్ల వ్యవహరించిన తీరు సిగ్గుచేటని దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పైన ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు దళిత సమాజం ఊరుకోదని గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత ప్రజాప్రతినిధుల పైన వ్యవహరించిన తీరు దళిత సమాజం మర్చిపోలేదని దళితుల పట్ల కెసిఆర్ కి గౌరవం లేదని ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దళితనేత గడ్డం ప్రసాద్ ని అత్యున్నత పదవిలో కూర్చోబెట్టి గౌరవించిందని గుర్తు చేశారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధు తన మాటలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ, సొసైటీ డైరెక్టర్ కేతిరి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి కంది క్రిష్ణ చైతన్య రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మైబు సింగ్ రాథోడ్, సర్పంచులు భూక్య బుజ్జి సురేష్, విక్రమ్, పత్తి రవి నాయక్, కనకమల్లు, వీరాసింగ్, లావణ్య హనుమ నాయక్, జ్యోతి వెంకన్న, మార్కెట్ డైరెక్టర్లు చీర అశోక్, కోరె కుమారస్వామి, సొసైటీ డైరెక్టర్ చిప్ప లక్ష్మణ్, వీరా స్వామి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ మాదారపు చరణ్, నాయకులు మాజీ సర్పంచ్ హంస విజయ రామరాజు, బొంత శ్రీను, వట్టె శ్రీనివాస్ రెడ్డి, మెంతుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన కాటారం నూతన సబ్ కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కాటారం నూతన సబ్ కలెక్టర్ సౌరబ్ శర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి మొక్కను అందజేశారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లా కలెక్టర్ ను కలిసిన సబ్ కలెక్టర్ కాటారం డివిజన్ లో పాలనాపరమైన అంశాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నూతన సబ్ కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. కాటారం డివిజన్ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండేలా పాలన కొనసాగించాలని సూచించారు.

# ట్రాక్టర్ ఇసుక లోడింగ్‌కు రూ. 800 మించి వసూలు చేస్తే కఠిన చర్యలు

## ఎస్సై పోచంపల్లి సతీష్



**చిట్యాల, సెప్టెంబర్ 07( జనం సాక్షి):** సోమవారం చిట్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్ స్వయంగా మానేరు వాగులోకి వెళ్లి అక్కడ ఇసుక లోడింగ్ పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఇసుక లోడింగ్, కూలీ రేట్లు తదితర అంశాలపై కూలీలకు పలు స్పష్టమైన సూచనలు, జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాక్టర్ ఇసుక లోడ్ చేయడానికి రూ. 800 కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ తీసుకోరాదని కూలీలకు స్పష్టం చేశారు. నిర్ణయించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. కొంతమంది గ్రామ పంచాయతీ చీటీల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా ఇసుక లోడింగ్ పనులను ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని, నిర్ణీత సమయ వేళలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై సతీష్ హెచ్చరించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై పోలీసుల తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడంతో పాటు మహిళా ప్రజాప్రతినిధులు అని చూడకుండా అనుచితంగా వ్యవహరించిన తీరును మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగ పెన్షన్లు మంజూరు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాలను కలెక్టర్ కు అందజేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**భీమిని సెప్టెంబర్ 7 జనం సాక్షి** :డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమిని లో ఘనంగా ఉపాధ్యాయ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిని మండలంలో పనిచేస్తున్న ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఘనంగా సత్కరించారు.భీమిని లో పని చేస్తున్న ఐ.విజయ వెంకటాపూర్ ఎం. లావణ్య మల్లిడి సుదర్శన్ ఎస్ మల్లేష్ శైలజ ఏ. మౌనిక లను సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువలతో కూడినదని ఉత్తమ విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వారు చేసిన సేవలను గుర్తించి సన్మానించడం జరిగిందని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి ఎనలేని సేవలను అందించి భారత రాష్ట్రపతి గా సేవలందించి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడని ప్రతి ఉపాధ్యాయుడు రాధాకృష్ణన్ బాటలో నడుచుకొని ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని అన్నారు. కార్య క్రమనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కలిసి మండల విద్యాధికారిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# డేంజర్ జోన్ ఇళ్లకు పరిహారం చెల్లించండి

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**మల్హార్, సెప్టెంబర్ 07(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచెర్ల టీజీ జెన్‌కో ఓసీపీ బ్లాక్-1కు 500 మీటర్ల డేంజర్ జోన్ పరిధిలోని ఇళ్ల సేకరణ ప్రక్రియను పూర్తి చేసి నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు.తాడిచెర్లలో డేంజర్ జోన్ పరిధిలోని ఇళ్లకు పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి పదేళ్లు గడిచినా ఇప్పటివరకు పరిహారం అందలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం నుంచి ఇళ్ల సేకరణకు నిధులు మంజూరై కలెక్టర్ ఖాతాలో జమ అయినప్పటికీ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని తెలిపారు. వెంటనే గ్రామసభ నిర్వహించి ఇళ్ల సేకరణ పూర్తి చేసి నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్‌రావు, భూ నిర్వాసితుల కమిటీ నాయకులు కేసారపు చంద్రయ్య, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, మాచర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరాలయంలో ఘనంగా లక్ష బిల్వార్చన, చండి యాగం



**పాలకుర్తి, సెప్టెంబర్ 07 (జనంసాక్షి)** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవంలో భాగంగా సోమవారం స్వామివారికి లక్ష బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, చండీయాగం కార్యక్రమలు అత్యంత వైభోవో పేతంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, దేవగిరి సంతోష్, శ్యామ్, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 07(జనం సాక్షి):**ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన అధికారులు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు.సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె కిషోర్ కుమార్, లోకల్ బాడీ వైవి గణేష్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ డీఆర్డీవో పరిధిలోని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిశీలించి,పరిష్కరించాలని అదనపు కలెక్టర్ గణేష్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కే. కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఎంహెచ్‌వో డా. రాజారెడ్డి, డీఆర్డీవో నాగ పద్మజ , జడ్పీ సీఈవో వసంత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వినతులను సమర్పించారు.

# ధర్నాకు వెళ్ళిన బీజేవైఎం నాయకులు అరెస్ట్



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 07 (జనం సాక్షి)** :రాష్ట్రంలోని 40 లక్షల మంది విద్యార్థులకు 15వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడు దల చేయాలని బిజెపి, బిజెవైయం ఆధ్వర్యం లో ఇందిరా పార్క్ దగ్గర ధర్నా తలపెడితే ఆ యొక్క ధర్నాకు పర్మిషన్ ఇవ్వకపోగా బిజెపి, బిజెవైయం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికార్యక్రమానికి బిజెపి జనగామ జిల్లా అధ్యక్షు డు సౌద రమేష్,బిజెవైయం జిల్లా అధ్యక్షుడు హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో యువమోర్చా బిజెపి నాయకులు తరలి వెళ్లడం జరిగింది. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తరుణంలో గేట్ల వద్ద పోలీసు పహారాలను ఏర్పాటు చేసి అరెస్టులు చేసి దబీర్పుర పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఫీజు బకాయిలు చెల్లిం చకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుం టునటువంటి రేవంత్ రెడ్డిని గద్దె దించేంత వరకు తగ్గేదిలేదని,రాబోయేరోజుల్లో మరెన్నో ఉద్యమాలు భారతీయజనతా యువమోర్చా ఆధ్వర్యంలో చేపడతామనిఅన్నారు.ఈకార్య క్రమంలో బిజెవైయం రాష్ట్ర నాయకులు కొల నుపాక శరత్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ తౌటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బిజెవైయం జిల్లానాయకులు డి కుమార్ యాదవ్, పులి కపిల్ ఆదిత్య , బిజెవైయం జిల్లా నాయకుడు అఖిల్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్,అజయ్ పాల్గొన్నారు.

# ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి కమిటీ ఎన్నిక

## వినాయక చవితి కమిటీ అధ్యక్షుడిగా చిలువేరు పున్నంలి

## ప్రధాన కార్యదర్శిగా దేవునూరి మధు

**మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 7 ( జనం సాక్షి):**-వినాయక చవితి నవరాత్రి



ఉత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ముదిరాజ్ యువజన సంఘం నాయకులు గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు-కోటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాముల ఆధ్వర్యంలో వినాయక చవితి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముదిరాజ్ యువజన సంఘం జెండాను ఆవిష్కరించారు. వినాయక చవితి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా చిలువేరు పున్నం, ప్రధాన కార్యదర్శిగా దేవునూరి మధులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మొగుళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్, ముదిరాజ్ యువజన సంఘం నాయకులు నందిని, దేవునూరి నరేష్ లు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని

## బిఆర్ఎస్ డిమాండ్



**మల్హార్, సెప్టెంబర్ 07( జనం సాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం మలహర్ మండల ప్రజావాణిలో నిరసన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెప్యాల ఇనగంటి నాగేశ్వర్ రావు, రామారావు, బానోతు రాజు కుమార్, (ఢిల్లీ రాజు) అజ్మీరా సమ్మయ్య నాయక్, పులిగంటి రామన్న, అజ్మీరా బాలాజీ నాయక్, ఇనుముల సతీష్, మందపల్లి శ్రీధర్, నౌల్ల సంపత్, అక్కినవేని సమ్మయ్య, మహిళా నాయకురాలు పంతకాని చంద్రకళ, తాండ్ర మార్కు, ఇందారపు శ్యామ్ మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్




వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 07(జనం సాక్షి): ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన అధికారులు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె కిషోర్ కుమార్, లోకల్ బాడీ వైవి గణేష్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 160 దరఖాస్తులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు 54, జీడబ్ల్యూఎంసీ కి 40 , హౌసింగ్ శాఖకు 12, డిఆర్డివో 11, ఇతర శాఖలకు సంబంధించిన 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ డీఆర్డీవో పరిధిలోని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిశీలించి,పరిష్కరించాలని అదనపు కలెక్టర్ గణేష్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కే. కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఎంహెచ్వో డా. రాజారెడ్డి, డీఆర్డీవో నాగ పద్మజ , జడ్పీ సీఈవో వసంత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వినతులను సమర్పించారు.

## ఎం.ఆర్.సి కార్యాలయాన్ని సందర్శించిన ఏఎంఓ



బయ్యారం సెప్టెంబర్ 7(జనంసాక్షి) జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సోమవారం మండల వనరుల కేంద్రాన్ని సి.ఎం.ఓ సురేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత విద్యాశాఖ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బయ్యారం మండలంలోని పాఠశాలల్లో విద్యా కార్యక్రమాల అమలు, విద్యార్థుల అభ్యసన స్థాయి, ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలల పర్యవేక్షణ, వివిధ విద్యాశాఖ యాప్‌లలో నమోదు చేయాల్సిన వివరాలు, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల పురోగతి, ఉపాధ్యాయుల డిప్యూటేషన్ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సంధర్భంగా ఏ ఎం ఓ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లక్ష్మణరావు ప్రధానోపాధ్యాయులు ధనుంజయ,పి. వెంకటేశ్వర్లు, వట్టం లింగరాజు, కె.ఉప్పలయ్య,

## మృతుడి కుటుంబానికి 17500 ఆర్థిక సాయం



స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 07 (జనం సాక్షి) :స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని శివుని పల్లి పరిధిలో గతంలో వాటర్ మ్యాన్‌గా పనిచేసిన బాబురావు ఇటీవల మృతి చెంద డం జరిగింది. శివునిపల్లి గ్రామంతో వారికున్న అనుబంధంవల్ల పలువురు వారితో సాన్నిహి త్యంతో మృతుడి కుటుంబానికి ఎంతో కొంత చిరు సహాయం అందించే బాధ్యతగా గ్రామం నుండి దాతలుఇచ్చిన 17,500 రూపాయలు మృతుడి కుటుంబానికి అందజేశారు. దాతల పేర్లు ఎడవెల్లి చంద్ర ప్రకాష్, మంగు వేద ప్రకా ష్, పోశాల కృష్ణమూర్తి, ముగ్గుంపురం కిషోర్ (అయ్యప్ప డిజిటల్ ఫోటో స్టూడియో), పాల కుర్తి కిట్టు,వేముగంటి రాంప్రసాద్ ( చిన్ని), శేఖర్ (అర్చకుడు),పిల్లలమర్రి వెంకటేశం, మామిడాల శ్రీనివాస్,పడాల ప్రభాకర్, కేసోజు అమరేందర్ ( రాజమాత వెల్డింగ్ షాప్ ),బుర్ర శంకర్,గుర్రం హరినాథ్ ( కౌన్సిలర్ ), తోట సురేందర్, పాలకుర్తి శ్రీనివాస్( స్వాతి ఎలక్ట్రా నిక్స్ ) వీరందరు వారికి తోచిన సహాయం అందజేసారు. 17500 అందరి సహకారంతో వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.

# గిరిజన దర్బార్‌లో వినతుల వెల్లువ

### ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ లెనిన్ వత్సల్ టోప్పో



ఏటూరునాగారం,సెప్టెంబర్ 07 (జనంసాక్షి). సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్‌లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (18) దరఖాస్తులు గౌరవ ప్రాజెక్టు అధికారికి స్వయంగా గిరిజనులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ దామోదర స్వామి అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి, జి ప్రతాప్ ఎస్టీసిటీడబ్ల్యు, డి జనార్దన్, డిప్యూటీ డైరెక్టర్, ఆర్ మహేందర్ ప్రోగ్రాం మేనేజర్, డిఎంహెచ్ఓ యం కొండల రావు, జెడియం కె వాని డిఎం జిసిసి, ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఐటిఐ, ఎల్ శంకర టిఎస్ఆర్టీసి మేనేజర్, అజాహార్ సయ్యద్, డిఇ మిషన్ భగీరధ, ఈ ప్రభాకర్ ఏఈ ఎలక్ట్రిసిటి, అజాహార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్నారు.

## క్రీడలు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయి



బయ్యారం సెప్టెంబర్ 7(జనంసాక్షి) క్రీడలు ఓ వ్యక్తి శారీరక, మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక రంగాలలో సమతుల్యమైన ప్రగతిని సాధించడానికి ఎంతో దోహద పడతాయని సర్పంచ్ గుగులోత్ శాంతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పి.డి.సునిత ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి క్రీడలను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో చోటుచేసుకునే గెలుపు ఓటములు ద్వారా పొందే అనుభవం జీవితం లో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. జిల్లాలో బయ్యారం మండలాన్ని క్రీడావిభాగంలో అగ్రభాగాన నిలుపాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా, పాఠశాల హెచ్ ఎం ధనుంజయ, ఎంఈఓ లక్ష్మణ్ రావు,లక్ష్మణ్ రావు నాయక్, మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, పి.డిలు, రామయ్య,అరుణ, భాస్కర్, వాలు నాయక్, శ్రీను,కవిత గ్రామస్తులు ,నాయిని శ్రీనివాస్ రెడ్డి, నందగిరి భద్రయ్య, నందిపాటి భవాణి, బీరెడ్డి శ్రీనివాస్,ఏనుగుల రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# కాటారం సబ్ కలెక్టర్‌గా సౌరబ్ శర్మ



కాటారం సెప్టెంబర్ 7 (జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ సబ్ కలెక్టర్ గా సౌరబ్ శర్మ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు. లాంచన పూర్వకంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం కాటారం కార్యాలయంలో కాటారం తహసిల్దార్ నాగరాజు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు సబ్ కలెక్టర్ సౌరబ్ శర్మకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమే బీజేపీ నాయకులు



పెద్దవంగర సెప్టెంబర్ 07(జనం సాక్షి ) ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి పోలీసులు చేసిన అక్రమ అరెస్ట్‌లకి కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామాలు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము, మండల అధ్యక్షుడు కట్లోజు భాస్కరా చారి, అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీజేపీ నాయకులు ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను నాశనం చేసే దిశగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ మంత్రులకు కమీషన్ల లాభాలు తప్పితే ఒక్క పౌరుడికి కూడా పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదు బిజెపి నాయకుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వ పెద్దల సూచనలతో మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారు 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా ఉంది బిజెపి నాయకుల అరెస్ట్‌తో ఉద్యమ ఆగిపోదు మరింత ఉధృత పెరుగుతుందన్నారు.

## మహంకాళి బోనాల పాలారం బండి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



కాజీపేట సెప్టెంబర్ 7 (జనం సాక్షి ) మహంకాళి బోనాల ఉత్సవాల్లో భాగంగా కాజీపేట లో నిర్వహించిన పాలారం బండి కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు. యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని మన సంస్కృతి, సంప్రదాయాలను పాటించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. తెలంగాణ పండుగలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

### సీఐ భరత్ సుమన్



పాలకుర్తి, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను మతాలకు అతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని, పాలకుర్తి సీఐ భరత్ సుమన్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ లో పోలీసుల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణపతి ఉత్సవ కమిటి నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ, మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, వాటి ఏర్పాటుకు ముందు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. డీజేల వినియోగంపై ఉన్న నిబంధనలను ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని, ఉత్సవాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అందరు పోలీసులకు సహకరించాలని, వినాయక నిమజ్జనం రోజు నిర్వహిం చే శాంతి యాత్రలో శాంతి భద్రతలకు కాపాడే క్రమంలో యువకులు, మండపాల నిర్వహకులు పోలీసులకు పూర్తి సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో పాలకుర్తి, కొడకండ్ల ఎస్సై లు దూలం పవన్ కుమార్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హామీలపై ఎంపీడీఓ తహసీల్దార్‌లకు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు

**పెద్దవంగర సెప్టెంబర్ 07(జనం సాక్షి )**కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలన,కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న తీరుపై ప్రజావాణిలో మండల యంపిడివో ,తహసీల్దార్ కు వినతి పత్రం బిఆర్ఎస్ మండల నాయకులు. అందించారు.తరువాత 6 గ్యారింటీలు,13 డిక్లరేషన్లు,420 హామీలు ఎక్కడ అంటూ ప్రధాన ప్రజా సమస్యలపైన మాట్లాడిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య.మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు 26 గ్రామ పంచాయతీల్లో మంజూరు చేసిన పనులను త్వరత్వరగా ప్రారంభించాలని కోరారు.రైతులకు రుణమాఫీ,రైతుభరోసా మహిళలకు □2,500 ఆర్థిక సాయం అమలు చేయకపోవడం వృద్ధులు,వితంతువులు, వికలాంగుల పెన్షన్లపై నిర్లక్ష్యంనిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అందకపోవడం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటం పేదలకుఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్,మండల నాయకులు శ్రీరాం సుధీర్,సర్పంచ్లు కాసాని హరీష్,గూగులోతు కవిత,మాజీ సర్పంచ్లు దుంపల సమ్మయ్య,విశ్వనాధుల జ్ఞానేశ్వర్ చారి,సల్లండి సుధాకర్,చింతల భాస్కర్,ధారావత్ రాజేందర్,ధారావత్ భీమా నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మల విజయశ్రీనివాస్,కేశబోయిన కుమారస్వామి



,రెడ్డబోయిన గంగాధర్,పులిగిల్ల కుమారస్వామి,కూకట్ల వీరన్న, బానోతు శ్రీను,ధారావత్ బుజ్జమ్మ,రమేష్ మాజీ ఉప్పసర్పంచ్లు శ్రీరాం రాము,మేకల శ్రీను,మొరిగడుదుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీలు పులిగిల్ల పూర్ణచందర్,ఎర్ర వెంకన్న,బొమ్మిడి కృష్ణ రెడ్డి,మొగలగని హరీష్, వల్లపు పరమేష్ ,యూత్ నాయకులు దేశెట్టి మహేష్,శ్రీరాం నవీన్,కూతురు అనుదీప్,పోతుగంటి శ్రీశైలం, జాటోతు శంకర్,కోతి రాజు,ఆవుల సోమన్న,బొమ్మెరబోయిన కొమురయ్య, ఈదురు వెంకన్న,ధారావత్ గణేష్ తదితరులు పాల్గొనారు.

## ఏటూరు నాగారం మండలం లో తుడుండెబ్బ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### జాతీయ రహదారి పై రాస్తారోకో

**ఏటూరునాగారం, సెప్టెంబర్ 07(జనంసాక్షి).**ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం లో తుడుండెబ్బ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఏటూరు నాగారం బస్టాండ్ నుండి ఐటిడిఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఐటిడిఏ ఎదురుగా జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా గిరిజనులు, తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర జాప్యం చేస్తున్నాయని తుడుండెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మహీపతి అరుణ్ ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించాలని, ఏజెన్సీ డీఎస్సీ ద్వారా ఏజెన్సీ సర్టిఫికెట్ ద్వారా ఆదివాసులకు ఉద్యోగాలు భర్తీ చేయాలని,1976 నుండి ఇప్పటి వరకు 50ఏళ్లుగా అక్రమంగా ఎస్టీ జాబితాలోకి వచ్చిన లంబాడీలు ఎటువంటి రాజ్యాంగ సవరణ లేకుండా రిజర్వేషన్లు పొందుతున్నారని,వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, మహారాష్ట్ర ఛత్తీస్ ఘడ్, నుండి వలస వచ్చిన లంబాడీలు అక్రమంగా రిజర్వేషన్ పొందుతున్నారని,దీంతో ఆదివాసులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని లంబాడీల ఓట్ల కోసం ప్రభుత్వాలు, రాజకీయ పార్టీ నాయకులు ఎంగిలిమెతుకులు తింటూ వారు పబ్బం గడుపుతున్నారని,



వెంటనే జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గోదావరి జలాలను సిద్దిపేట, సిరిసిల్ల, మహబూబ్నగర్ ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు కానీ స్తానిక ఏజెన్సీ మండల లకు చుక్క నీరు కూడా అందించడం లేదని ఆరోపించారు. ఐటిడిఏ ద్వారా పరిపాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రభుత్వాలు దిగివచ్చే వరకు లక్షలాది మందితో అసెంబ్లీ ముట్టడిస్తామని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు 'విద్య ప్లస్'

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07(జనంసాక్షి ):**జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడంతో పాటు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు చేపట్టిన విద్య ప్లస్ పైలట్ ప్రాజెక్ట్ పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తెలిపారు. ఎస్ ఐ ఆర్ 2026 లో భాగంగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలకురాలు యోగితరాణా కు విద్యా ప్లస్ పై వివరణాత్మక సమీక్షా నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో సాంకేతికత ఆధారిత, ప్రామాణికమైన, రియల్ టైమ్ పర్యవేక్షణతో కూడిన బోధనా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే 'విద్య ప్లస్' పైలట్ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని గుర్తించి, అవసరమైన మేరకు బోధనా విధానాలలో మార్పులు తీసుకురావడం ద్వారా మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో 5 నుంచి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారి విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ





అమలు, డిజిటల్ పరికరాలు అందుబాటులో లేని విద్యార్థుల కోసం ప్రింటెడ్ క్యూ.ఆర్. ఆర్కో కార్డుల ద్వారా మూల్యాంకనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రశ్నలకు అనుగుణంగా ఎ ,బి, సి, డి సమాధాన కార్డులను ప్రదర్శించగా, ఉపాధ్యాయులు వెబ్ కామ్ ద్వారా వాటిని స్కాన్ చేసి ఫలితాలను తక్షణమే నమోదు చేసే విధానం అమలు చేయడం జరుగుతుందని, తరగతి గదులలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధనా సహాయక వ్యవస్థను వినియోగించి పాఠ్యాంశాల సారాంశం, విద్యార్థుల సందేహాల నివృత్తి, సంబంధిత వీడియోలు, సిమ్యులేషన్లను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, తద్వారా విద్యార్థుల్లో ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఒకే విధమైన అధ్యయన ప్రణాళికను అమలు చేయడం ద్వారా విద్యార్థుల మధ్య ఉన్న అభ్యసన అంతరాలను తగ్గించి, అందరికీ సమానమైన విద్యా అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో రోజువారీ బోధనా కార్యక్రమాలు, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల అభ్యసన స్థాయి, విద్యా ప్రతిభ తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక రియల్ టైమ్ డాష్‌బోర్డ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన చోట తక్షణమే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల అకాడమిక్ ప్రతిభను పెంపొందించేందుకు 'విద్య ప్లస్' పైలట్ ప్రాజెక్ట్ కీలకంగా దోహదపడుతుందని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):**ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ సదానందం మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, జ్ఞానం పెంపొందించడంతో పాటు వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించడం ఇతర ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తినిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన సుగుణ, వామన్‌రావు, వెంకటరమణ, అనితారాణి, రమణారెడ్డి, రామ్మోహన్, ప్రేమలత, పద్మప్రియ, జయశ్రీ, లావణ్య, లక్ష్మి, చందన లను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో అరుణరాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారి అపర్ణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోడేఘాట్ హవల్దార్ కుంరశీ కొద్దూకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నివాళి



**కెరమెరి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి)**కెరమెరి మండలంలోని జోడేఘాట్ ప్రాంతానికి చెందిన హవల్దార్ కుంరం కొద్దు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కుంరం కొద్దు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుంరం.కొద్దు మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, సిడం జగన్నాథ్ రావు, రాథోడ్ దేవీదాస్, అయూబ్ ఖాన్, మడవి రాజు, కుటుంబ సభ్యులు కుంరం మారుతి , లక్మన్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రాథోడ్ రమేష్ మానసిక వికలాంగురాలికి సహకారం

**కెరమెరి ,సెప్టెంబర్ 7(జనంసాక్షి)** పుట్టుకతో మానసిక వైకల్యంతో బాధపడుతున్న యువతికి మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్(విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జిల్లా కన్వీనర్ రాథోడ్ రమేష్ అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు.కెరమెరి మండలం ఖైరి గ్రామ పంచాయతీకి చెందిన



నాగోసే మోతిరామ్ – రుక్మాబాయిల చిన్న కుమార్తె లక్ష్మి పుట్టుకతో మానసిక వైకల్యంతో (మెంటల్) బాధపడుతోంది. ప్రభుత్వం వికలాంగులకు అందిస్తున్న చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేయాలంటే వికలాంగుల ధ్రువీకరణ పత్రం అవసరం.నిరుపేదలైన ఆ తల్లిదండ్రులకు హైదరాబాద్ వెళ్లి పరీక్షలు ఎలా, ఎక్కడ చేయించుకోవాలో తెలియక ఆందోళనలో ఉన్నారు. ఈ క్రమంలో ఇతరుల సూచన మేరకు రాథోడ్ రమేష్ ను ఆశ్రయించారు.మానవతా దృక్పథంతో స్పందించిన రాథోడ్ రమేష్ స్వయంగా లక్ష్మిని ఆమె తల్లిదండ్రుల సహకారంతో సోమవారం నాడు హైదరాబాద్ లోని ఎర్రగడ్డ మానసిక వైద్యశాలకు తీసుకెళ్లి మానసిక వైద్య పరీక్షలు నిర్వహించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన రాథోడ్ రమేష్ ను స్థానికులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## మహిళా ఎమ్మెల్యేలపై దాడిని ఖండిస్తూ బీఆర్ఎస్ నిరసన

### నల్ల బ్యాడ్జీలతో గుడిహత్నూర్ మండలంలో ఆందోళన



**గుడిహత్నూర్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి)** అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని నిరసిస్తూ గుడిహత్నూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సరికాదన్నారు. ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులపై అసెంబ్లీ ప్రాంగణంలోనే దాడి జరగడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మహిళా ప్రజాప్రతినిధులకు జరిగిన అవమానానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, యువ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో నిర్మల్ చిన్నారికి అరుదైన గౌరవం



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 07,(జనంసాక్షి):** యాదాద్రి జిల్లా స్వర్ణగిరి ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య కళా పోటీల్లో నిర్మల్‌కు చెందిన చిన్నారి గుర్రం సంహిత కూచిపూడి నాట్యంలో అద్భుత ప్రతిభ కనబరిచి 'స్వర్ణగిరి బాలాజీ అవార్డు' అందుకుంది. నిర్మల్ పట్టణానికి చెందిన గుర్రం మహిత, ప్రణయ్ దంపతుల కుమార్తె సంహితకు ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల కుటుంబ సభ్యులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కేవలం ఐదేళ్ల వయసులోనే కూచిపూడి నాట్యంపై ఆసక్తి పెంచుకున్న సంహిత.. భక్తి భావాన్ని ప్రతిబింబించేలా హావభావాలు, అభినయంతో నృత్యాన్ని ప్రదర్శించింది. ఆమె ప్రదర్శనకు కళాక్షేత్రంలో హాజరైన సభికులు చప్పట్లతో అభినందించారు. చిన్నారి ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకోవడంతో నిర్వాహకులు ఆమెను అవార్డుతో సత్కరించారు. చిన్న వయసులోనే నృత్యరంగంలో ప్రతిభను చాటుతూ రాష్ట్రస్థాయి వేదికపై అవార్డు అందుకోవడం పలువురు అభినందించారు. భరతనాట్యంతో పాటు భారతీయ కళలు, సంస్కృతిపై చిన్నారికి మరింత ఆసక్తి పెంచేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. సంహితకు పలువురు కళాకారులు, ప్రముఖులు, బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

## కెరమెరి ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

### ఎంపీడీవో అంజద్ పాషా



**కెరమెరి సెప్టెంబర్ 7 (జనంసాక్షి)** కెరమెరి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ అంజాద్ పాషా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగా ముకధంగూడ గ్రామ పంచాయతీకి చెందిన పలువురు మహిళలు, వితంతువులు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు. తమకు సరైన ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలనీ సూచించారు.

### గోశాల,వేద పాఠశాల కోసం

## స్థలం కేటాయించాలని వినతి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి)** బెల్లంపల్లి బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో గోశాల, వేద పాఠశాల కోసం స్థలం కేటాయించాలని ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు వివిఎల్ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలో దాదాపు 300 కుటుంబాలపైగా బ్రాహ్మణులు నివసిస్తున్నారని ఏదైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం తమ విజ్ఞప్తిని పరిశీలించి స్థలాన్ని కేటాయించాలని కోరారు. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గోశాల, వేద పాఠశాల, యజ్ఞశాల నిర్మాణంతోపాటు వేద గాయత్రీ మాత ఆలయం నిర్మాణం చేపట్టాలని సంకల్పించాలని తెలిపారు. ఇట్టి విషయమై ఇది వరకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు వినతి పత్రం సమర్పించినట్టు వివరించారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తమ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ ప్రత్యేక సలహాదారు కొమ్మెర లక్ష్మణ్ సభ్యులు జగన్మోహన్, మనోజ్ పాండే, చిమిరాల శ్రీనివాస్, దత్తాత్రేయ రావు, సత్యనారాయణ, మహేష్ శర్మ, భజరంగ్ కొలరియాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ గళం

### కుంటాల ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పణ



**కుంటాల, సెప్టెంబర్ 7(జనం సాక్షి ):** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను, హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ కుంటాల మండల కేంద్రంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శ్రేణులు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు స్థానిక బస్టాండ్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కుంటాల మండల ఎంపీడీఓ, ఎంఆర్ఓ లకు ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కన్వీనర్ పడకండి దత్తు, కల్లూరు సర్పంచ్ పెంటవర్ దశరథ్, మాజీ సర్పంచ్ చిన్న రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, మాజీ ఉపసర్పంచ్ రమేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోశెట్టి, నాయకులు రజినీకాంత్, గాజ శ్రీనివాస్ ముదిరాజ్, సాయి, వంశీకృష్ణ, శ్రీనివాస్, ఏ ప్రవీణ్, రాకేష్, మనోహర్, సంతోష్, రాజు, గను, మహేష్, చిట్టి మరియు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలపై అలసత్వం వద్దు

### నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 07,(జనంసాక్షి)ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక సమస్యకు పలు శాఖల ప్రమేయం ఉంటే సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలపై అర్జీలు అందాయి. జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ సదానందం మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, జ్ఞానం పెంపొందించడంతో పాటు వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించడం ఇతర ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన సుగుణ, వామన్‌రావు, వెంకటరమణ, అనితారాణి, రమణారెడ్డి, రామ్మోహన్, ప్రేమలత, పద్మప్రియ, జయశ్రీ, లావణ్య, లక్ష్మి, చందన లను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణరాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారి అపర్ణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిరీష కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి

### కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి: ఆప్




**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 07, (జనంసాక్షి):** ఆదివాసీ యువతి శిరీష కుటుంబానికి రూ.కోటి పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) డిమాండ్ చేసింది. శిరీష కుటుంబానికి న్యాయం చేయాలని 'చలో అసెంబ్లీ'కి వెళ్తున్న ఆప్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్, జిల్లా జనరల్ సెక్రటరీ సి.హెచ్. వినోద్‌కుమార్, ట్రెజరర్ అబ్దుల్ సాదిక్‌లను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండించింది. మహిళల భద్రత, విద్యారంగ నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి హోం, విద్యాశాఖల బాధ్యతల నుంచి తప్పుకుని, ప్రత్యేక మంత్రులను నియమించాలని ఆప్ నాయకులు డిమాండ్ చేశారు.

## విలీన విద్యకు సమన్వయంతో కృషి చేయాలి




**నిర్మల్ బ్యూరో: సెప్టెంబర్ 07, (జనంసాక్షి)** విలీన విద్య కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ ఎన్. ప్రవీణ్ సూచించారు. సోమవారం జిమీరాత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల (జఘూచీ) కోసం ప్రత్యేక విద్యా బోధకులు, ఐఈఆర్‌పీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి అలింకో శిబిరాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమాన్ని పూర్తి చేసి, అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్లు, ప్రత్యేక విద్యా బోధకులు, ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల దగా పాలనపై భగ్గుమన్న బీఆర్ఎస్



ఏటూరునాగారం, సెప్టెంబర్ 07(జనంసాక్షి). ఎన్నికల సమయంలో ప్రజలకు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు పూర్తవుతున్నా వాటిని అమలు చేయకుండా తీవ్రంగా మోసం చేసిందని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి. లక్ష్మణ్ బాబు ఆగ్రహవ్యక్తం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు పాలనకు నిరసనగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ఏటూరునాగారం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగా పాలనకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ... శాసనసభలో ప్రజా సమస్యలపై, కాంగ్రెస్ వైఫల్యాలపై నిలదీసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలతో పాటు ప్రజా ప్రతినిధులను, ఎమ్మెల్యేలను పోలీసులు అక్రమంగా అసెంబ్లీకి పోకుండా అడ్డుకుని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తమ వైఫల్యాలుబయటపడతాయనే భయంతోనే ప్రతిపక్ష నాయకులను అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకుంటోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం వాటి అమలును పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేసి, ఇప్పటికైనా ప్రజలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ఎన్నికల హామీల అమలుపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, కాకులమర్రి ప్రదీప్ రావు, జిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్, తాటి కృష్ణయ్య, భూక్య జంపన్న, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, సర్పిడి రామ్ నర్సయ్య, కక్ర రవీందర్, సయ్యద్ సర్దార్ పాషా, బుల్లెట్ ఓదెలు, తాడువాయి మాజీ అధ్యక్షులు దండుగల మల్లయ్య, కుమ్మరి చంద్రబాబు, కాటాపుర్ సర్పంచ్ మోహన్, చంద్రబాబు, మాదరి చంద్రమౌళి, ఎక్స్ ఎంపీపీ తురం పద్మ, బడిక రమేష్, చిట్టి మల్ల సమ్మయ్య, తాడ్వాయి సర్పంచ్ శిరీష, జాడి బోజారావు, ఉప సర్పంచ్ పర్వతల ఎల్లయ్య, యలవర్తి శ్రీనివాస్, దొడ్డ కృష్ణ, కావిరి చిన్నికృష్ణ, వావిలాల పోశయ్య, వావిలాల ముత్తయ్య, వావిలాల రాంబాబు, కటుకూరి రాఖి, యశ్వంతు, మెరుగు వెంకటేశ్వర్లు, పాలకుర్తి శ్రీనివాస్, చంద లక్ష్మీనారాయణ, వావిలాల కిషోర్, బట్టు రమేష్, ప్రజా ప్రతినిధులు కొండాయి చిన్ని, గంప కిరణ్, ఏంపెల్లి రాజు,పెద్ద బోయిన బాలకృష్ణ, బట్టు గోపి, ఎస్కె బాబా, తాడ్వాయి ఉపసర్పంచ్ నవీన్, మాదరి రాంబాబు, తాళ్ల పెల్లి మోహన్, కమలమ్మ, సంగం లక్ష్మి, బండి లక్ష్మి, మహేశ్వరి, భానుమతి, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దెత్తున నినాదాలు చేశారు.

## మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనుచిత ప్రవర్తన సరికాదు

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు శీలం శ్యామ్



**స్టేషన్ ఘన్ పూర్,సెప్టెంబర్ 07 (జనంసాక్షి ):** మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనుచిత ప్రవర్తన సరికాదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు శీలం శ్యామ్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం,మహిళా నాయకురాళ్లు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి పట్ల దురుసుగా వ్యవహరించడాన్ని శీలం శ్యామ్ తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం అత్యంత అప్రజాస్వామిక చర్యఅని పేర్కొన్నారు. ప్రజా స్వామ్య దేవాలయమైన అసెంబ్లీలోకి ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలు వలకు విరుద్ధమన్నారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా, దురుసుగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం



**గూడూరు,సెప్టెంబర్ 07(జనంసాక్షి):** విద్యార్థులు తమ లక్ష్యలతో పాటు క్రమశిక్షణను కలిగి ఉండాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ జన్ను రాజమౌళి, గాదం స్వామి నాదం, పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలోని జీటీహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్‌లో విద్యార్థినుల కోసం పర్సనాలిటీ డెవలప్‌మెంట్, టైం మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్ వాల్యూస్ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ జన్ను రాజమౌళి,గాదం స్వామినాదం, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జన్ను రాజమౌళి,జీ. స్వామినాథంలు విద్యార్థినులకు పలు విలువైన విషయాలను వివరించారు.విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం,చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడం, జీవితంలో క్రమశిక్షణ మరియు విలువలను పాటించడం వంటి అంశాలపై ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎంఈఓ ఏ.సుజాత మాట్లాడుతూ.. విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తులో వారు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ఈ సెషన్ ఎంతో ఉపయోగకరంగా ఉందని కొనియాడారు.విద్యార్థినులు కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని, నేర్చుకున్న అంశాలను తమ జీవితంలో ఆచరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అనిత,స్థానిక టీచర్స్,శ్రీలత,సునీత, ఉమా రాణి,కళ్యాణి,రాజలక్ష్మి,అనిత లతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కేటీకే-6 గనిలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

### క్షేత్రస్థాయిలో నిబంధనల అమలుకు జీఎంల పిలుపు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కేటీకే-6 గనిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి క్షేత్రస్థాయిలో నిబంధనల అమలుకు జీఎంలు పిలుపునిచ్చారు. గనుల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేసేందుకు ఆక్యుపేషనల్ సేఫ్టీ హెల్త్, వర్కింగ్ కండిషన్స్ కోడ్-2020, సెంట్రల్ రూల్స్-2026 పై భూపాలపల్లి ఏరియాలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొదటి షిఫ్ట్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డితో కలిసి జీఎం సేఫ్టీ కార్పొరేట్ సాయిబాబు, జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ కె. మల్లయ్య కేటీకే-6 ఇంక్లైన్ భూగర్భ గనిని సందర్శించారు. గనిలోని పని ప్రదేశాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి ఉద్యోగులు, కార్మికులు భద్రతా నిబంధనలు పాటిస్తున్న తీరును పరిశీలిస్తూ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గనుల్లో ప్రతి ఉద్యోగి, కార్మికుడి ప్రాణ భద్రతే సంస్థకు ముఖ్యమన్నారు. భద్రత విషయంలో రాజీ లేకుండా ప్రమాదాలను ముందే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, ఓఎస్ హెచ్, డబ్ల్యూసీ కోడ్ నిబంధనలను రికార్డులకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, సేఫ్టీ ఫస్ట్ భావన ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్వో టు జీఎం శ్యామ్ సుందర్, ఏజీఎం జ్యోతి, సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్, ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, కేటీకే ఓసీ-3 పీఓ రామస్వామి, అన్ని గనుల ఏజెంట్లు, మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, ప్రాజెక్టు, ఫిట్, గ్రూప్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ నివాళులర్పించిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7 ( జనం సాక్షి):** మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి పరామర్శించారు.మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకూబ్ పాషా తండ్రి మహమ్మద్ అబ్దుల్ నబీ ఆదివారం రాత్రి మరణించారు. సోమవారం అతని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారులు యాకూబ్ పాష, రజాక్, అన్వర్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాధావత్ బాలునాయక్, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ అంబాల రవి, మాజీ సర్పంచ్ జరుపుల బిక్షం, మైనార్టీ నాయకులు యాకూబ్ పాష, మైనార్టీ కుల పెద్ద మనిషి అంకూస్, అంబాల శ్రీను, ఇరుకల శ్రీనివాస్, మెండె విజేందర్, తుమ్మేటి సుభాష్, జరుపుల శ్రీను, కొర్ర శివ , చెట్టబోయిన అచ్చాలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఎమ్మెల్యే పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పోలీసు అధికారులు సస్పెండ్ చేయాలి



**నర్సంపేట సెప్టెంబర్ 7 (జనం సాక్షి)** అసెంబ్లీ సమావేశాలకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరే సమయాన ఎమ్మెల్యేలను అసెంబ్లీ రాకుండా ప్రజల పక్షాన మాట్లాడకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలు గుణపాఠం చెప్తారని వెంటనే పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి. సోమవారం అన్నారు ఆమె మాట్లాడుతూ ప్రజల పక్షాన మాట్లాడే గొంతుకను నొక్కడానికి ప్రయత్నించిన విధానాన్ని నేను ఖండిస్తున్నాను మరీ ముఖ్యంగా బిఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలను మహిళలు అని చూడకుండా సబితా ఇంద్రా రెడ్డి పైన జుట్టు పట్టుకొని మెడల్ పి సుకే విధానాన్ని చూస్తుంటే ఇంత నీచమైన ప్రభుత్వాన్ని చూడలేదు చూడము కూడా మరో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వారి కొంగును గుంజడం ఏంటి వందలాది మంది ముందు ఎంతవరకు కరెక్ట్ ఈ విధానాన్ని చూస్తుంటే కడుపు రగిలిపోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలి లేదంటే ఇంతకింత మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కాంగ్రెస్ వాళ్లకి అక్కా చెల్లెలు లేరా ఎవరికి .ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇలా నిరసన తెలుపుతూ అయినా అమలు చేస్తారని వేసుకొని వస్తే అదేదో నేరమైనట్టు వీళ్ళ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటులో మీ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నల్ల టీ షర్ట్ వేసుకొని పార్లమెంట్ కు వెళ్లొచ్చు కానీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు వెళ్లకూడదా మీ కాంగ్రెస్ వాళ్ళకు ఒక న్యాయం తెలంగాణలో ఉన్న బిఆర్ఎస్వాళ్లకి ఒక న్యాయమా ఇంత దుర్మార్గపు పాలనను అంతమొందించే కాలం తప్పకుండా వస్తుంది పద్ధతి మార్చుకోవాలి ప్రజలు మార్పు కావాలి అని కోరుకుంటే ప్రజలను హింసిస్తున్నారా విద్యార్థుల తల్లిదండ్రుల్లారా రైతులారా మేధావి వర్గం ఉద్యోగస్తులు సబ్బండ వర్గాల వారికి ఇదే మా విజ్ఞప్తి మీరు చూస్తున్నారు కదా ఈ రక్షక పాలన అవసరమా ఈ కాంగ్రెస్ పాలన అవసరమా ఈ రేవంత్ రెడ్డి పాలన ఒక్కసారి ఆలోచించండి ఎంత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు గతంలో ఎప్పుడైనా ఉన్నదా ఇప్పటికైనా ఆలోచించండి ఎవరు పక్షాన నిలబడతాం అనుకుంటున్నారూ ఆమె అన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం



**రెబ్బెన,సెప్టెంబర్07(జనం సాక్షి):** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తయినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెబ్బెన ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. మహిళలకు నెలకు రూ.2,500 సాయం, తులం బంగారం, స్కూటీ అందించడంతో పాటు వారికి రక్షణ కల్పించాలని కోరారు. రైతులకు రైతుభరోసా, పంటలకు బోనస్, నిరంతర ఉచిత విద్యుత్, ఎరువుల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు రూ.12 వేల సాయం అందించాలని, ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పించి జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, విద్యార్థులకు విద్యాభరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు రూ.4 వేల పింఛన్ ఇవ్వాలని, ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వర్గాలకు ప్రకటించిన డిక్లరేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నిలిచిపోవడంతో మురుగు, చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. హామీల అమలుపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**కెరమెరి, సెప్టెంబర్ 7(జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల 420 హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంబాజీ నాయక్, మాజీ ఎంపీపీలు అబ్దుల్ కలాం, పెందోర్ మోతీరాం డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనకు వ్యతిరేకంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో దొంగ హామీలను ఇచ్చి గద్దెనెక్కిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేసి నెరవేరుస్తామని చెప్పి 1000 రోజులైన ఇంకా హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ధ్వజమెత్తారు.

మహిళలకు నెలకు రూ.2500/–

తులం బంగారం,

విద్యార్థినిలకు స్కూటీలు

రైతు కూలీలకు రూ.12000

ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12000

అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ జాబ్ క్యాలెండర్

విద్యార్థులకు విద్య భరోసా, పెండింగ్ ఫీజు బకాయిలు

ప్రతి రైతుకు రైతు భరోసా, కొరత లేకుండా ఎరువుల పంపిణీ, పంటకు బోనస్, ఉచిత 24 గంటల విద్యుత్

పెంచిన పెన్షన్లు


ఇచ్చిన అన్ని డిక్లరేషన్లు, అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు కొద్దు, చోలే నాగనాథ్, తుంరం లచ్చు, ఆత్రం ధర్ము, జాటోత్ శారద ఉమేష్, కుర్సెంగ రాధాబాయి దందు, మాజీ ఎంపీటీసీలు ఇష్తేకర్ దేశ్ముక్, శేక్ యునుస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు కుద్భోద్దీన్, మాజీ సర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి బీఆర్ఎస్ సర్పంచ్ ఇబ్రహీం




**నెన్నెల, సెప్టెంబర్ సెప్టెంబర్ 7 (జనం సాక్షి )** నెన్నెల: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు సోమవారం నెన్నెల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల కార్యక్రమంలో కాంగ్రెస్ హామీల అమలుపై వినతిపత్రం అందజేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీ, రైతులకు రైతు భరోసా, పంటలకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు కూలీలకు ఏటా రూ.12 వేల సాయం అందించాలని కోరారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, నిరుద్యోగులకు భృతి, ఉద్యోగాలు, ఉద్యోగ నియామక పంచాంగం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు రూ.4 వేల పింఛన్ అందించాలని కోరారు. ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేల సాయం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని, హామీల అమలుపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెన్నెల సర్పంచ్ ఎండీ ఇబ్రహీం, బీఆర్ఎస్ నాయకులు సంగతి రామ్‌చందర్, సున్నం రాజు, బోనత్ మధుకర్, అశోక్ గౌడ్, అంజన్న, శివ ప్రసాద్, సుగుణయ్య, నారాయణ, మల్లేష్, శ్రావణ్, కృష్ణస్వామి, శ్రీశైలం, తాజ్, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



**నేరడిగొండ సెప్టెంబర్7(జనంసాక్షి):** బోథ్ మండలంలోని కుచ్లాపూర్ సర్పంచ్ మైలి నారాయణ,ఉప సర్పంచ్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుద్దులు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు నానిగంటి లక్ష్మారెడ్డి సోమవారం రోజున మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలన పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం కల్పిస్తూ,గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుచ్లాపూర్ సర్పంచ్ మైలి నారాయణ,ఉప సర్పంచ్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుద్దాల అరుణ్ రెడ్డి,మాజీ బోథ్ అసెంబ్లీ అధికార ప్రతినిధి యండి సద్దాం,నాయకులు మురళి గౌడ్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## సన్నలకు బోనస్ కావాలంటే
# తప్పనిసరిగా ఆన్లైన్ నమోదు చేసుకోవాలి



**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 7,(జనంసాక్షి )** ప్రభుత్వం గుర్తించిన 7,రకాల సన్న వరి విత్తనాలు వేసిన రైతులు డీలర్ల వద్ద తీసుకున్న వరి రకాలను ఈ నెల 10,వ తేదివరకు ఆన్లైన్ లో నమోదు చేసుకుంటేనే, 500,వందల రూ. బోనాస్ వస్తుందని, డీలర్ వద్ద కొనుగోలు చేసిన రసీదు,తో డీలర్ వద్దే నమోదు చేసుకోవాలని, లేదా పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బిల్ రసీదు, తమ వెంట తీసుకొని వస్తే , రైతువేదికలో ఆన్లైన్ నోమోదు చేయడం జరుగుతుందని ఏ ఈ ఓ, శ్రీవిద్య అన్నారూ..

# కెరమెరిలో బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు



**కెరమెరి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 15 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పార్టీ తలపెట్టిన సచివాలయ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కెరమెరి మండలంలో ముందస్తు అరెస్టులు చేపట్టి బీజేపీ నాయకులైన తుకారం, వేణు, కోవా విజయ్, శ్రీకాంత్లను అదుపులోకి తీసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ.. పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులతో ఆందోళనలను ఆపలేదని మండిపడ్డారు.

## పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
## బిల్లా యాదగిరి



**వేలేరు సెప్టెంబర్ 7(జనం సాక్షి)** వేలేరు మండల కేంద్రం పరిధిలోని వీధులలో పరిశుభ్రంగా(క్లీన్ గా) ఉండాలని ఉద్దేశంతో గడ్డి మరియు అలమును తొలగించుటకు గ్రామపంచాయతీ నిధుల ద్వారా కేటాయించిన దోజర్ పనిని ప్రారంభించిన ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ... వేలేరు గ్రామ పంచాయతీ నిధుల ద్వారా వీధులలో ఉన్నటువంటి గడ్డి మరియు అలమును తొలగించి వీధులు శుభ్రంగా ఉండేందుకు దోజర్ పనులు ప్రారంభించడం జరిగిందని అదేవిధంగా డ్రైనేజీ శుభ్రంగా ఉండడానికి, వీధులు శుభ్రంగా ఉండడానికి ప్రత్యేకంగా లేబర్ ద్వారా కూడా పనులు చేయించడం జరుగుతుందని, గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా సర్పంచ్ తెలియజేసిన. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్, పంచాయతీ కార్యదర్శి విజయ వార్డు సభ్యులు సంధ్య, ప్రవళిక ,పర్వీన్ , ప్రశాంత్ ,సురేష్ సునీల్ మరియు గ్రామ పెద్దలు చెంద్రమొగిలి,రామనకర్,సదనందం,రాజు,తదితరులు పాల్గొన్నారు.